విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 252 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 16 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 252 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 16 WEDNESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ట్రూడో ఆరోపణల్లో నిజం లేదు - భారత్



న్యూఢిల్లీ : కెనడాలో నేర కార్యకలాపాలకు భారత్ మద్దతు ఇస్తోందంటూ ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని ఆరోపించింది. నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారాన్ని ఇచ్చామని కెనడా చేస్తున్న వాదనల్లో నిజం లేదని తెలిపింది. గతంలో చేసిన ఆరోపణల్లో భాగంగానే పాత విషయాలను ట్రూడో మళ్లీ తెరపైకి తెచ్చారని విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం."నిజ్జర్ హత్య కేసులో భారత్‌కు విశ్వసనీయమైన సాక్ష్యాధారాలను అందించామన్న కెనడా అధికారుల వాదనలో నిజం లేదు. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే భారత్‌పై నిందలు మోపడం.. మొదటి నుంచి కెనడా విధానం ఇదే. దక్షిణాసియా వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి నేరస్థులను భారత ఏజెంట్లు ఉపయోగించుకుంటున్నారని కెనడా పోలీసుల ఆరోపణలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. కెనడాలోని భారత హైకమిషనర్‌తో గతేడాది చర్చలు జరిపిన తర్వాత.. ఇప్పుడు ఆయనను ట్రూడో ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం" అని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.కెనడా-భారత్ మధ్య తాజాగా చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన ట్రూడో.. మళ్లీ పాత పాటే పాడారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని తమ నిఘా వర్గాలు పేర్కొన్నాయని.. ఇందుకు సంబంధించి ఆధారాలు ఇచ్చామని అన్నారు. ఈ విషయంలో ఏజెంట్లపై చర్యలు, తదితర అంశాలపై చర్చించేందుకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది.

# మందుబాబులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన చంద్రబాబు సర్కార్!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్త మద్యం షాప్ ల లాటరీ పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు.ప్రస్తుతానికి షాపుల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది. కొత్త మద్యం షాపుల్లో అమ్మకాలు కూడా రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఉన్న లిక్కర్ బ్రాండ్లను మళ్లీ మార్కెట్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇక ఇదే సమయంలో ఏపీలో మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. మద్యంపై డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెస్ విధిస్తూ జీవోను జారీ చేసింది. లిక్కర్ పై రెండు శాతం సెస్ విధించింది. మద్యం ల్యాండెడ్ రేట్లపైన సెస్ విధించేలాగా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సెస్ ద్వారా సుమారు 100 కోట్ల ఆదాయం వస్తుందని



ప్రభుత్వం అంచనా వేసింది. ఈ సెస్ ద్వారా సమీకరించిన నిధులను డ్రగ్స్ నియంత్రణకు, రిహాబిలిటేషన్ సెంటర్లకు ప్రభుత్వం వినియోగించే ఆలోచనలో ఉంది. ఇదిలా ఉంటే నిన్న లాటరీ విధానం ద్వారా మద్యం షాపులను ప్రభుత్వం కేటాయించింది. రేపటి నుంచి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ అమల్లోకి రానుంది. తాజాగా ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అదనపు ప్రివిలేజ్ ఫీజ్ క్రింద చిల్లర కాకుండా తదుపరి 10రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. అంటే మద్యం బాటిల్ ఎంఆర్పి ధర 150.50పైసలు గనుక ఉంటే దానిని 160 రూపాయలకు పెంచేలా అదనంగా ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది. అంతేకాదు విదేశీ మద్యం బాటిల్స్ పైన కూడా అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద ఎంఆర్పి ధరలో చిల్లర కాకుండా తదుపరి 10రూపాయలకు పెంచింది ఏపీ ప్రభుత్వం.ఇక గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్ లకు గండిపడగా, కూటమి ప్రభుత్వం మళ్లీ డిజిటల్ పేమెంట్ లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిటల్ పేమెంట్లు రాష్ట్ర వ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని మద్యం అమ్మకాలలో అవలంబించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. అక్టోబర్ 16వ తేదీ నుండి నూతన మద్యం పాలసీ అమలులోకి రానున్న నేపథ్యంలో డిజిటల్ చెల్లింపుల ద్వారా లిక్కర్ బిజినెస్ జరగబోతుంది.

# పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో కలిసి ముందుకెళ్లాలి: రాజ్‌నాథ్‌సింగ్

హైదరాబాద్: పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు."కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయో ఒగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి" అని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు.దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. "మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ



విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# అత్తాకోడళ్లపై అత్యాచారానికి ఒడిగట్టిన కిరాతకులు అరెస్టు



హిందూపురం: దోపిడీలు, అత్యాచారాలకు పాల్పడటం అలవాటుగా మారిన వ్యక్తులే సత్యసాయి జిల్లాలో వలస కూలీలపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులు నాగేంద్ర, ప్రవీణ్‌తో పాటు మరో ముగ్గురు మైనర్లను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. రెండ్రోజుల క్రితం నిర్మాణంలో ఉన్న ఓ ఫ్యాక్టరీ వాచ్‌మెన్ ఇంట్లోకి ప్రవేశించి అత్తాకోడళ్లపై గ్యాంగ్‌రేప్ చేసి, ఇంట్లో ఉన్న రూ.5,200 నగదు దోచుకెళ్లినట్టు వివరించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నట్టు ఎస్పీ చెప్పారు.

**ఏం జరిగిందంటే?**

కర్ణాటకలోని బళ్లారికి చెందిన ఓ కుటుంబం ఉపాధి కోసం 5 నెలల కిందట చిలమత్తూరు మండలంలోని నల్లబొమ్మనపల్లికి వచ్చింది. తల్లిదండ్రులు, కుమారుడు, కోడలు నిర్మాణంలో ఉన్న ఓ పేపర్ మిల్లులో పనిచేస్తున్నారు. మిల్లు పక్కనే తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకుని నివసిస్తున్నారు. శుక్రవారం పని ముగించుకొని షెడ్డులో నిద్రకు ఉపక్రమించారు. తండ్రి, కుమారుడు ఆరుబయట నిద్రిస్తుండగా.. అత్త, కోడలు షెడ్డు లోపల పడుకున్నారు. శనివారం తెల్లవారుజామున 2.40 గంటలకు కొందరు దుండగులు రెండు ద్విచక్ర (మిగతా 4వ పేజీలో)

# ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టులో పిటిషన్.. ఈసీకి నోటీసులు



న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై అత్యున్నత న్యాయస్థానంలో ఓ పిటిషన్ దాఖలైంది. ఈ క్రమంలో కేంద్రంతో పాటు, భారత ఎన్నికల సంఘానికి సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచితాల హామీలను లంచాలుగా పరిగణించాలని కోరుతూ బెంగళూరుకు చెందిన ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలు చేయకుండా నిరోధించడానికి చర్యలు తీసుకునేలా పోల్ ప్యానెల్‌ను ఆదేశించాలని అందులో కోరారు. ఈ ఉచితాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుందని అభ్యర్థనలో వెల్లడించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించింది. ఇదే అంశంపై పెడింగ్‌లో ఉన్న పలు కేసులతో కలిపి దీన్ని విచారించాలని సుప్రీం నిర్ణయించింది. ఈ క్రమంలోనే కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేశారు.పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ హన్సారియా ఈ అంశంపై అత్యవసర విచారణ జరపాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలు ఓటర్లపై తీవ్ర ప్రభావితం చూపడంతో పాటు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తున్నాయని న్యాయస్థానంలో పేర్కొన్నారు.

# 48 గంటల్లో నిందితులను పట్టుకున్నాం: ఏపీ హోం మంత్రి అనిత




అమరావతి: శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో నిందితులను 48 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారని ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. వారికి వేగంగా శిక్ష పడాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు.దీనిపై విచారణను ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు."సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. దీనిలో ప్రజల భాగస్వా మ్యం ఉండాలని కోరుతున్నాం. ఇళ్లు, వాణిజ్య సముదా యాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసుశాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యమవుతుంది. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. వాటిని వినియోగించి నేర నియంత్రకు సహకరించాలి. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మహిళల భద్రతకు ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన ఘటనలో ఐదుగురు నిందితులను పట్టుకోగా.. వారిలో ఒకరిపై 37 కేసులు ఉన్నాయి. ఆ నిందితుడిపై అత్యాచార ఆరోపణలూ ఉన్నాయి. అందుకే త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హోం మంత్రి అన్నారు.

# ఎగ్జిట్‌పోల్స్‌పై ఆత్మపరిశీలన అవసరం - ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ : ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. వీటికి ఎటువంటి శాస్త్రీయత లేనప్పటికీ భారీ అంచనాలను సృష్టిస్తున్నాయని పేర్కొంది.ఇలాంటి భారీ అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని, ఈ విషయంలో మీడియా సహ భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకునే సమయం ఆసన్నమైందని తెలిపింది. మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ఈవిధంగా స్పందించింది."ఎగ్జిట్‌పోల్స్ తో మాకు సంబంధం ఉండదు. అయితే, శాంపిల్ సైజ్ ఏంటి.,? సర్వేలు ఎక్కడ జరిగాయి. అంచనాలకు అనుగుణంగా ఫలితాలు రాకుంటే మన బాధ్యత ఎంతవరకు? అనే విషయంలో భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం" అని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య అంతరమనేది చివరకు నిరాశకు దారితీస్తుందన్నారు. ఇటీవల హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇవ్వగా.. వాస్తవ ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చిన నేపథ్యంలో రాజీవ్ కుమార్ ఇలా స్పందించారు.మరోవైపు హరియాణా ఎన్నికల ఫలితాల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ఆరోపణలపైనా ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది. ముఖ్యంగా ఈవీఎం బ్యాటరీలపై చేసిన ఆరోపణలకు స్పందిస్తూ.. అవి కాలిక్యులేటర్ మాదిరిగానే ఉంటాయని పేర్కొంది. ఈవీఎంలపై వచ్చిన 20 ఫిర్యాదులకు వాస్తవాలతో కూడిన వివరణ ఇస్తామని పేర్కొంది. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు మొదలైన అరగంటలోపే టీవీల్లో ఫలితాలపై విశ్లేషణలు చేయడాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రశ్నించారు.

# ఏపీకి వెళ్లాల్సిందే.. ఐఏఎస్ లకు షాకిచ్చిన క్యాట్..!

అమరావతి: ఏపీ రాష్ట్ర పునర్విభజన ప్రకారం ఏపీకి కేటాయించిన ఐఏఎస్ లు ఏపీకి వెళ్లాలని కేంద్రం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పలువురు ఐఏఎస్ లు క్యాట్ ను ఆశ్రయించారు.మంగళవారం దీనిపై క్యాట్ విచారణ చేపట్టింది. చివరికి ఈ ఐఏఎస్ లకు క్యాట్ షాకిచ్చింది. డీవోపీటీ ప్రకారం ఎక్కడి వారు అక్కడే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసింది. బుధవారం యథావిధిగా రిపోర్ట్ చేయాలని క్యాట్ తేల్చి చెప్పింది. విచారణ సందర్భంగా క్యాట్ ఐఏఎస్ లపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారని.. వారికి సేవ చేయాలని మీకు లేదా అని ప్రశ్నించింది.ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయని క్యాట్ స్పష్టం చేసింది. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా అని ఐఏఎస్ ల తరఫు న్యాయవాదిని అడిగింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది వాదించారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదని.. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేసింది.దీంతో తెలంగాణలో పని చేస్తున్న ఏపీ కేడర్ కు చెందిన అధికారులు బుధవారం ఏపీ సీఎస్ వద్ద రిపోర్ట్ చేయాల్సి ఉంది. దీనిపై ఐఏఎస్ ఏం చేస్తారో చూడాలి. ఏపీ కేడర్ కు చెందిన 11




మంది ఐఏఎస్, ఐపీఎస్ లు తెలంగాణలో కొనసాగుతోన్నారు. ఈ 11 మందిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్ తో పాటు పలువురు ఐఏఎస్ లు ఉన్నారు. అయితే ఈ 11 మంది ఐఏఎస్ లు ఇక్కడే పని చేసేందుకు అవకాశం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 11 మందిలో కీలక విభాగాల్లో పని చేస్తున్నారని.. వీరిని వెంటనే రిలీవ్ చేయడం వల్ల పాలనకు సంబంధించి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే క్యాట్ నిర్ణయంతో తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మరోవైపు ఏపీలో పని చేస్తున్న తెలంగాణ కేడర్ కు చెందిన అనంతరాము, ఎస్ఎస్ రావత్, హరికిరణ్, సృజన, శివశంకర్ ఏపీ ప్రభుత్వం రిలీవ్ చేసింది.

# ఎడిటోరియల్

## దిగ్భ్రాంతికర హత్యాకాండ

మాజీ మంత్రి, మహారాష్ట్రలోని అధికార జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత బాబా సిద్దిఖీని ముంబయ్‌లో మాఫియా శైలిలో హత్య చేసిన తీరు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. సినీ నటుడు సల్మాన్ ఖాన్ సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తదుపరి లక్ష్యాలంటూ వినిపిస్తూ ఉండడం ఆందోళన రేపుతోంది. మరికొద్ది రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న ఆ రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిపై సందేహాలు కలిగిస్తోంది. సల్మాన్‌తో సన్నిహిత సంబంధాల రీత్యా సిద్దిఖీ లక్ష్యంగా మారారని కథనం. కుమారుడి నియోజకవర్గంలోని మురికివాడల పునరభివృద్ధి వ్యవహారంలో కుంభకోణం ఆయన మెడకు చుట్టుకుందని మరో వాదన. ఇంకా అనేక రకాల కుట్ర కోణాలూ వినవస్తున్నాయి. సిద్దిఖీ దారుణ హత్యకు కారణాలు ఏమైనప్పటికీ, రానున్న ఎన్నికల్లో ఈ ఘటన తాలూకు రాజకీయ పర్యవసానాలు కచ్చితంగా ఉండే అవకాశం మాత్రం కనిపిస్తోంది. ఇప్పటికే మహారాష్ట్రలో అస్తుబిస్తుగా ఉన్న పాలక కూటమిని ఎన్నికల వేళ ఇది ఇరుకున పెట్టే అంశం కానుంది. విద్యార్థి నేత నుంచి గ్యాంగ్‌స్టర్‌గా మారిన లారెన్స్ బిష్ణోయ్ జైలులో ఉన్నా, అనేక నెలలుగా ఈ హత్యకు పథకం వేసినట్లు కథనం. జైలులో ఉన్నా సెల్‌ఫోన్ సహా సమస్త సౌకర్యాలతో బిష్ణోయ్ లాంటి కొందరు ఖైదీలు రాజభోగాలు అనుభవిస్తూ ఉండడం మన వ్యవస్థకు పట్టిన తెగులు. ముంబయ్‌లో రద్దీగా ఉండే బాంద్రా ప్రాంతంలో శనివారం, విజయదశమి నాటి రాత్రి సిద్దిఖీపై దాడి చేసిన ముగ్గురు దుండగులు ముందుగా ఆయన రక్షకుడిపై పెప్పర్‌స్ప్రే జల్లి, ఆపైన సూటిగా 6 బుల్లెట్లు కాల్పులు జరిపి ఊరేగింపులో కలిసిపోయారట. హాస్పిటల్‌కు హుటాహుటిన తరలించి, దాదాపు రెండు గంటల పాటు వైద్యులు శ్రమించినా సిద్దిఖీ ప్రాణాలను కాపాడలేకపోయారు. ఇద్దరు నిందితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ, కాల్పులు జరిపిన మూడో వ్యక్తి ఇప్పటికీ పరారీలో ఉన్నాడు. బిష్ణోయ్ పక్షాన ముగ్గురు సుపారీ ఇచ్చి పథక రచన చేయగా, మరో ముగ్గురు కాల్పులు జరిపారనీ, నిందితులు యూపీ, పంజాబ్, హర్యానా – ఇలా వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చి రెక్కీ జరిపినట్లూ, దొరకకుండా వాట్సప్, సిగ్నల్ యాప్‌ల ద్వారా కథ నడిపినట్లూ సమాచారం. సరిగ్గా వారం పైచిలుకు క్రితమే ముంబయ్‌లోని బైకులా ప్రాంతంలో మరో ఎన్సీపీ నేత కత్తిపోట్లకు గురయ్యారు. ఆ ఘటనను మర్చిపోకముందే ఇప్పుడీ దారుణహత్య జరగడం విషాదం. దాదాపు 48 ఏళ్ళ పాటు కాంగ్రెస్‌లో ఉండి, పాపులర్ రాజకీయ నేతగా ఎదిగిన చరిత్ర సిద్దిఖీది. ఏటేటా ఆయన ఆర్భాటంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు, వాటికి హాజరయ్యే నగర ప్రముఖులు, మరీ ముఖ్యంగా హిందీ సినీ అగ్ర తారలు జగత్ప్రసిద్ధం. అంత పేరు, పలుకుబడి, ప్రజాక్షేత్రంలో సుదీర్ఘ అనుభవం ఉన్న బాబా సిద్దిఖీని స్వయంగా ఎమ్మెల్యే అయిన ఆయన కుమారుడు జీషన్ కార్యాలయం ఎదుటే హత్య చేయడం దిగ్భ్రాంతికరం. 'వై ప్లస్' కేటగిరీ భద్రత ఉన్నప్పటికీ ఇలా ఓ పాపులర్ నాయకుడు దారుణహత్యకు గురికావడం వ్యవస్థల వైఫల్యానికి ఉదాహరణ. అదీ పోలీసు బందోబస్తు ఎక్కువగా ఉన్న దసరా ఉత్సవాల హంగామా సమయంలోనే జరగడం పరాకాష్ఠ. దేశ వాణిజ్య రాజధానిలో ఇలాంటి ఘటన జరిగిందంటే, పాలకులకు ఇది మరీ మాయని మచ్చ. గ్లామర్ నిండిన హిందీ చిత్రసీమ, ఖరీదైన ముంబయ్ రియల్ ఎస్టేట్, ఈ రెంటితోనూ ముడి పడ్డ మాఫియా ముఠా నేతల ముక్కోణపు వ్యవహారం ముంబయ్‌లో ఎప్పుడూ ఒక డెడ్లీ కాంబినేషన్. కొన్ని నియోజకవర్గాలు అచ్చంగా మాఫియా నేతల కనుసన్నల్లోనే నడుస్తూ వచ్చాయి. 1980, '90లలో ముంబయ్‌లో దావూద్ ఇబ్రహీమ్, ఛోటా రాజన్ లాంటి మాఫియా నేతల గ్యాంగ్ వార్ తెలిసినదే. గతంలో చాలా ఏళ్ళ క్రితం ప్రముఖ సినీ నిర్మాత, ఆడియో కంపెనీ అధినేత గుల్షన్ కుమార్ హత్య ఇలాగే జరిగింది ప్రజలకు గుర్తే. కానీ, ఇప్పుడు కటకటాల వెనుక ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్ ఇలాంటి చర్యలకు దిగడమే దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ప్రముఖులపై హింసాత్మక దాడులు, హత్యలు ఈ ఏడాది వరుసగా జరుగుతూ ఉండడం ఆందోళనకరమైనది. ఇదే ఏడాది ఫిబ్రవరిలో ఫేస్‌బుక్ లైవ్‌లో ఉండగా శివసేన (యూబీటీ) నేత ఒకరు దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ ఘటనపై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో లోపాలతో ఆగ్రహించిన హైకోర్ట్ చివరకు ఆ కేసును గత నెలలో సీబీఐకి బదలాయించాల్సి వచ్చింది. ఇవన్నీ పోలీసులకూ, పాలకపక్షానికీ చెంపపెట్టు. మహారాష్ట్రలో శివసేన, బీజేపీ, ఎన్సీపీలతో కూడిన మహాయుతి సర్కార్‌కు ఇప్పటికే బోలెడన్ని చిక్కులున్నాయి. అధికారం కోసం ఈ పార్టీలన్నీ అనైతిక కూటమి కట్టాయనే భావన ఉంది. కూటమి పాలనపై అసంతృప్తి సహా ఇంకా అనేకం ఉండనే ఉన్నాయి. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ బలం పుంజుకుంటూ ఉండడంతో, ఎన్నికల వేళ... ముంబయ్‌లో టోల్‌ఫ్రీ ప్రయాణం సహా రకరకాల జిమ్మిక్కులకు సర్కారు సిద్ధమవుతున్న పరిస్థితి. ఇలాంటప్పుడు సిద్దిఖీ హత్య జరిగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు బాధ్యత వహించాల్సిన హోమ్ శాఖకు బీజేపీ నేత, సాక్షాత్తూ డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథి. అదీ కాషాయపార్టీకి ఇబ్బందికరమే. సిద్దిఖీ మీద గతంలో అనేక అవినీతి ఆరోపణలున్నా ఈ హత్య ఊహించనిది. ముంబయ్‌లో మళ్ళీ ఒకప్పటి గ్యాంగ్‌వార్ పరిస్థితులు రాకుండా ఉండాలంటే, సర్కారు ఉక్కుపాదం మోపాలి. అన్ని పక్షాలూ రాజకీయాల కన్నా రాష్ట్రంలో భయరహిత వాతావరణం నెలకొనేందుకు కృషి చేయాలి. గతంలో ఎంతో పేరున్న ముంబయ్ పోలీసులు ఈ కేసును సవాలుగా తీసుకోవాలి. దోషులకు శిక్ష పడేలా చూడాలి. పోయిన ప్రతిష్ఠను తెచ్చుకోవాలి. చట్టం మీద ప్రజలకు మళ్ళీ నమ్మకం నెలకొనేలా చూడడం పాలకుల తక్షణ కర్తవ్యం.

# మద్యం ఆదాయం పైన పెట్టిన దృష్టి..

### సూపర్ సిక్స్ పథకాల అమలుపై చంద్రబాబు దృష్టి సారించకపోవడం దురదృష్టకరం: ఎంపీ మిథున్ రెడ్డి



రాయల్ జర్నలిజం (రాయచోటి)అక్టోబర్ 15 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమా ల నిర్వహణలో జిల్లాను ఆదర్శంగా నిలుపుతాం: వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డిప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజల పక్షాన వైఎస్ఆర్ సిపి ఎప్పటికీ నిలుస్తుంది: వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మద్యం ఆదాయంపై పెట్టిన దృష్టి సూపర్ సిక్స్ పథకాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించక పోవడం దురదృష్టకరమని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎం ఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డిలతో కలసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించారు... ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఎక్కడా లభించడం లేదని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని, ఇప్పుడు అదికూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక ధర రెండింతలు పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ప్రజలను మోసాగిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసాగిస్తున్న కూటమి ప్రభుత్వం: ఆకేపాటి అమరనాథరెడ్డి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అన్నమయ్య జిల్లాను సమిష్టి కృషితో ఆదర్శంగా నిలుపుతామని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర నాధ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలవుతున్నా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించడం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కన్నా అధికంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తామని బూటకపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుని ప్రజలను మోసగిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు విని తాము మోసపోయామని , ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే మాకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అందేవని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారన్నారు.

అప్పట్లో ఇసుక, మద్యంపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఇసుక ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. అందుబాటులో ఇసుక లేక గృహ నిర్మాణ దారులు, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు కూటమి నేతలు సిండికేట్ గా ఏర్పడి మద్యం అమ్మకాలను అధిక రేట్లకు అమ్మడానికి సిద్ధమవుచున్నారన్నారు. డైవెర్షన్ రాజకీయాలు చంద్రబాబుకే చెల్లు అని వారు దుయ్యబట్టారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగకున్నా కానీ , విజయవాడ వరదలు, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో వచ్చిన వ్యతిరేకతపై ప్రజల దృష్టి మరల్చేందుకు లడ్డూ అంశాన్ని దుష్ప్రచారం చేశారన్నారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత: గడికోట శ్రీకాంత్ రెడ్డి

కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రజలే రోడ్లపైకి వచ్చి నిలదీసే పరిస్థితులు ఏర్పడ్డాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజల పక్షాన నిలబడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు బాపట్లలో ఘన నివాళులు




రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 14 : నేడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్దగల అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిచారు. ఈ కార్యక్రమమునకు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అబ్దుల్ కలా0 40 విశ్వవిద్యాలయాల నుండి 7 గౌరవ డాక్టరేట్లను పొందారని ఇస్రో, డిఆర్డిఓలతో కలిసి పనిచేసినందుకు, ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981 లో పద్మ భూషణ్, 1990 లో పద్మవిభూషణ్ లతో సత్కరించిందని తెలిపారు. భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన, ఆధునీకరణకు చేసిన కృషికి 1997 లో అబ్దుల్ కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారత్ రత్నాను అందుకున్నారన్నారు. 2013 లో "అంతరిక్ష–సంబంధిత పథకానికి నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించినందుకు" అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి వాన్ బ్రాన్ అవార్డును అందుకున్నారని తెలిపారు. అతని పుట్టినరోజైన అక్టోబరు 15 న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యువ పునరుజ్జీవనోద్యమ దినోత్సవంగా జరుపుతుందని అన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం "డాక్టర్ ఎ. పి. జె. అబ్దుల్ కలామ్ పురస్కారం"ను ఏర్పాటు చేసిందని,



ఇందులో 8 గ్రాముల బంగారు పతకం, ప్రశంసాపత్రం, రు. 5,00,000 నగదు బహూకరిస్తారు. శాస్త్రీయ వృద్ధిని, మానవీయ శాస్త్రాలను, విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో కృషి చేసిన రాష్ట్రప్రజలకు 2015 నుంచి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని ఇస్తోందని కొనియాడారు. అబ్దుల్ కలామ్ పుట్టిన 84వ వార్షికోత్సవం సందర్భంగా, 2015 అక్టోబరు 15 న ప్రధాని నరేంద్ర మోడీ, న్యూఢిల్లీలోని డిఆర్‌డిఓ భవన్‌లో కలామ్ జ్ఞాపకార్థం తపాలా బిళ్ళలను విడుదల చేశారాణి తెలిపారు. నాసా వారి జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ పరిశోధకులు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) ఫిల్టర్లలో కనుగొన్న కొత్త బాక్టీరియాకు కలామ్ గౌరవార్థం సోలిబాసిల్లస్ కలామీ అని పేరు పెట్టారని తెలిపారు. 2015 అక్టోబరు 15న భారతదేశ రక్షణశాఖా మంత్రి మనోహర్ పారికర్ హైదరాబాద్‌లోని డిఆర్డీవో మిస్సైల్ కాంప్లెక్స్ పేరును, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం మిసైల్ కాంప్లెక్స్‌గా మార్చారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, డి.రామ్మోహన్, నక్క ప్రకాష్ రావు, గవిని ప్రసాద్, కె. ఏడుకొండలు, కొక్కిరాల రాజేంద్ర , సిరాజ్, జనసేన పార్టీ బాపట్ల నాయకులు కామిశెట్టి సాయిబాబు, అబ్దుల్ కలాం గారి అభిమానులు, తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ 50 లక్షల నిధులతో సిసి రోడ్డుకు భూమి పూజ



భట్టిప్రోలు, అక్టోబర్ 15 (రాయల్ జర్నలిజం) రాష్ట్రాన్ని పునర్మించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామం లో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా ఐలవరం గ్రామానికి విచ్చేసి రూ 50 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఆనందబాబు మాట్లాడుతూ బాపట్ల రేపల్లె జాతీయ రహదారి నుండి ఐలవరం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం చిన్న వంతెన వద్ద నుండి ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దనున్న 'మారి'డొంక వరకు రూ 50 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆనంద్ బాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు అభివృద్ధి కుంటుబడిపోయిందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మానం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండుగ కార్యక్రమాలు పండగ వాతావరణం లో నిర్వహిస్తున్న ఈ అభివృద్ధి పనులు పూర్తి చేసి ఇదే పండగ వాతావరణం లో మళ్లీ ప్రారంభిస్తామన్నారు. 2014 నుంచి 2019 మధ్యలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, ఒక్క ఛాన్స్ అన్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేడని ఆనందబాబు ఎద్దేవ చేశారు. చిన్నచిన్న గ్రామాల్లో కూడా లక్షల కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని, అదేవిధంగా ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంచి విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామ న్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు కళ్ళుగా అభివృద్ధి చేస్తారన్నారు. అనం తరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం తరఫున మంజూ రైన బియ్యం పంపిణీని ఆనందబాబు లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ ఉచిత బియ్యం పంపిణీ ని ఐలవరం తోపాటు అద్దేపల్లి భట్టిప్రోలు గ్రామాలలో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలియ వచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ, తహసిల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వి రమణ, ఈవో పి ఆర్ డి టి ఊహారాణి, ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ పలు శాఖల అధికారులు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# Our area is not suitable for setting up sand reaches: VRDS Surendra Reddy



Royal Journalism (Veerballi) October 15:""On Tuesday, VRDS Surendra Reddy handed over a petition to MRO Shravani that the Mandavya river under Veerballi mandal is not a suitable area for setting up sand dunes. He said that there are good water bores and farmers' bores on both sides of the river, and if sand is moved here, there is a possibility of water problems due to the underground water. In the previous floods, the sand was washed away and now we are facing water problems for the crops. Earlier, JC inspected the area and said that this area is not suitable for sand docks here. The villagers of Polu Chennareddygari Palli, Kamma Palli, Vongimalla have collected signatures and appealed to Emmarvogari asking them not to have sand docks in our area.

# అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



భట్టిప్రోలు, అక్టోబర్ 15 (రాయల్ జర్నలిజం) భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల లో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన,డిబేటింగ్ పోటీ లు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారి గారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నపల్లి సత్యనారాయణ (నాన్నగారు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు)హాజరై మాట్లాడుతూ " "కలలు కనండి, వాటిని సాకారం చేయండి"అన్న అబ్దుల్ కలాం గారి పిలుపును గుర్తు చేస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను కలలను,మీ యొక్క కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని విద్యార్థిని, విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. వ్యాసరచన పోటీల్లో విజేతలుగాపీ షారోన్ ,సిహెచ్ జెస్సికా ,కె యశ్వంత్ లు డిబేటింగ్ పోటీలలోజి వర్షిణి ,పీ షారోన్,సిహెచ్ జెస్సికాలు బహుమతులు సాధించారని హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రామ కృష్ణ (హోమియో డాక్టర్)జి మురళీ మోహన్, రెడ్డి సుధాకర్,శైలజ, ఎస్ రామకృష్ణ, శ్రీనివాస్ రావు,హరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన... ఎమ్మెల్యే బూర్ల



రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా పల్లె పండుగ వారోత్సవాలను, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. సందర్భంగా కాకుమారి మండల పరిధి గ్రామాల్లో మొదటి విడుదల ఆరు గ్రామాలు ఎంపిక చేయబడగా సుమారు 60 లక్షల రూపాయలు సిసి రోడ్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొమ్మూరు గ్రామంలో 15 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించే భాగంలో, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు పాల్గొని శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. మొదటి దశలో మండలానికి 60 లక్షల రూపాయలు నిధులతో గ్రామాల్లో పలు సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు అనంతరం మిగిలిన గ్రామాల్లో కూడా సిమెంట్ రోడ్లను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత రైతు అధ్యక్షులు నక్కల అగస్టీన్, మాజీ ఎంపీపీ నక్కల శైలజ, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి త్రాగునీటి అవసరతల కొరకు నూతన వాటర్ ప్లాంట్ నిర్మించుకునేందుకు పెదనందిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావి శివరామకృష్ణయ్య లక్ష రూపాయలు విరాళ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

# స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటిన బాపట్ల యువతి





రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 15 : పద్నాలుగేళ్ల వయసులో ఇప్పటికే దాదాపు రెండువందల పతకాలను కైవసం చేసుకొని, మది నిండా ఒలింపిక్స్‌లో దేశానికి పతకం తేవాలనే ఆశతో తన ప్రస్థానం ప్రారంభించింది బాపట్ల కు చెందిన సి.హెచ్ అవిఘ్న. ఈనెల 11 నుంచి 14వరకు భువనేశ్వర్ లో జరిగిన సిబిఎస్సి జాతీయ స్విమ్మింగ్ పోటీలలో నాలుగు సిల్వర్ మోడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 50 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో సిల్వర్, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో సిల్వర్,100 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే పోటీలలో సిల్వర్, 100 మీటర్ల మేడ్లీ రిలే పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి బాపట్ల సత్తా చాటారు. ఎక్కడ స్విమ్మింగ్ పోటీలు జరిగినా పాల్గొంటూ పతకాల పంట పండిస్తోంది. విదేశంలో ఉంటున్నా.. పోటీలున్న ప్రతీసారి భారత్‌కి వస్తూ తనదైన స్టైల్‌లో సత్తా చాటుతోంది అవిఘ్న. మరి ఆమె కెరీర్ ఎలా ప్రారంభమై, ఏ విధంగా సాగుతుందో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. పుట్టి పెరిగింది, చదువుకుంటోంది ఒమన్ రాజధాని మస్కట్‌లో, ఉద్యోగరీత్యా తండ్రి అక్కడే స్థిరపడ్డారు, ఆరేళ్ల వయస్సులో అవిఘ్న తండ్రితో పాటు ఆఫీసుకు వెళ్లినప్పుడు అక్కడ స్విమ్మింగ్ ఫూల్‌ను ఆసక్తిగా గమనించింది. అప్పడే ఆమెలోని ఆసక్తి గమనించిన తన తండ్రి వినయ్ అదే రంగంలో నుంచి ప్రోత్సహించారు. కానీ రాష్ట్రానికి, భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది అవిఘ్న లక్ష్యం. అందుకోసమే అవిఘ్న ఇక్కడ జరిగే పోటీల కోసం ఒమన్ నుంచి భారత్కు వస్తోంది. రాష్ట్రం తరఫున పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తోంది. నాలుగు రోజుల పాటు జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ఏడు మెడల్స్ సాధించి తోటి క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా కృషి చేసింది. పోటీలలో వరుసగా మెడల్స్ సాధిస్తున్న క్రీడాకారిణికి శిక్షణ ఇచ్చిన వారితోపాటు, తల్లిదండ్రులను కుడా ఘనంగా అభినందించారు.

# మారు మూలా ప్రాంతాలు కుడా ఓ స్థాయిలో అభివృద్ధి చెందుతాయ్... మంత్రి అనగాని



రాయల్ జర్నలిజం ( రేపల్లె) అక్టోబర్ 15 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం, గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏపీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా రేపల్లె మండలం వేజుల్లలంక, బేతపూడి గ్రామాలలో సీసీరోడ్లు, బోర్లు వంటి తదితర అభివృద్ధి పనులకు మంత్రి సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. తదుపరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంతో మారుమూల ప్రాంతాలు సైతం స్థాయిలో అభివృద్ధిలోకి రానున్నాయని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి చెప్పారు. పల్లెలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కుంటుపడిన వ్యవస్థలన్ని అభివృద్ధిలోకి వస్తాయన్నారు. గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రూ.4,500 కోట్లు నిధులు వెచ్చించి 30 వేల పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రణాళికలు రచించినట్లు వివరించారు. సర్పంచ్ లకు ఆత్మగౌరవం కల్పించాలని 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1,900 కోట్ల నిధులను గ్రామాలకు కేటాయించినట్లు చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో 73 పనులు మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తే గ్రామ స్వరాజ్యం, పరిపాలన సులువుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు



కార్యరూపం దాలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఇంటింటా పండుగ జరగాలని గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. నిజాంపట్నం కల్వర్టు దెబ్బతనడంతో మైనింగ్ నిధులతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ పరిపాలనపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపడుతున్న పనులతో గ్రామాలు అభివృద్ధి జరగనున్నాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా రూ.89 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు అధికారిక, సాంకేతిక అనుమతులు మంజూరు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లకు పైగానే నిధులు కేటాయించామన్నారు. సిసి రోడ్డులు, డ్రైనేజీలు, బోర్లు, స్మశాన వాటికలను అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అలాగే పశు పోషకులకు చేయూతనివ్వడానికి 775 గోకులాల షెడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. 20వ తేదీ వరకు గ్రామాలలో పండుగ వాతావరణం కల్పించడానికి పంచాయతీ వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని, అధికారుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పి ఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతికి బాటలు వేస్తాం పంచాయతీలను తీర్చిదిద్దుతాం

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి,అక్టోబర్ 15 (రాయల్ జర్నలిజం) కొరిశపాడు (మం) కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో జరిగిన "పల్లెపండుగ -పంచాయితీ వారోత్సవాలు" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పమిడిపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలబెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు.కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ.11కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు,ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వాసులు సామాజిక భవనం మరియు మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని పల్లె ప్రగతికి బాటలు వేసి,మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతామని తెలిపారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో సుమారు 60 కోట్లకు పైగా నిధులతో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు, గృహాలు,గోకులం షెడ్లు,పంట కాలువలు,ఫారం ఫాండ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు.

పండుగలకు వేదికగా గ్రామాలు ఉండేవి. కాని వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసిందని,కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నరేగ నిధులను ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని. కానీ వైసీపీ ప్రభుత్వం నరేగ నిధులను పక్కదారి పట్టించి జేబులు నింపుకుందని. చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.

**జగన్ పాలనలో జలజీవన్ మిషన్ ను నిర్వీర్యం**

జగన్ పాలనలో జలజీవన్ మిషన్ ను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు,ఆ జలజీవన్ మిషన్ లో కూడా 100 కోట్ల స్కామ్ చేసి పేదలకు మంచినీరు ఇచ్చే విషయంలో కూడా నిధులను దోచుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత వైసీపీదేనని. కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని తద్వారా గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల టిడిపి,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె పండుగ గ్రామ పంచాయితీ వారోత్సవాలు

గుంటూరు,అక్టోబర్ 15 ( రాయల్ జర్నలిజం) పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా జిల్లాలో 13.73 కోట్ల నిధులతో 160 అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో నిర్వహించిన " పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాలు " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పాల్గొన్నారు. మొదట సీసీ రోడ్డు పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 14 వ తేది నుండి 20 వ తేది వరకు పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము గురించి తెలుపుతూ గ్రామ సభల్లో ఆమోదించిన పనులను ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో గుర్తించిన అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేపట్టి వాటిని సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసుకోవడం లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఈ రోజు గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు ఏర్పాటుకు శంఖు స్థాపన చేయడం జరిగిందన్నారు. ఇంతే కాకుండా మండలంలో కోటి రూపాయలతో 12 పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లా డుతూ ప్రజాపాలన రాష్ట్రంలో వచ్చిందని , గ్రామాల్లో వున్న ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలు ఆగిపోయిన అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నట్లు శాసన సభ్యులు తెలిపారు. వివిధ మార్గాల ద్వారా నిధులు సమీకరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇటీవల సంభవించిన వరదలకు గ్రామంలో పంట నష్టం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టపోయిన నెల రోజుల లోపే రైతుల ఖాతాలకు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కొన్ని కారణాల వల్ల పంట నష్టం అందని వారికి త్వరలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో 1750 ఎకరాల పంట నష్టం సంభవించిందని , ఒక హెక్టారుకు రూ.25 వేల ప్రకారం ప్రభుత్వం పంట నష్టం అందించిందన్నారు. ఈ గ్రామానికి మైనింగ్ సెస్ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగాహా కోరారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనాహా సింహ , చేబ్రోలు మండల ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ



గ్రామాల అభివృద్ధికి చేపడుతున్న ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా వుందని , గ్రామాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా వి. శంకర్ , చేబ్రోలు మండల తహశీల్దార్ శ్రీనివాస శర్మ , యంపీడీఓ సుజాత , స్థానిక జనసేన పార్టీ నాయకులు మార్కండేయ బాబు , గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# గుంటూరు వాసులకు కేంద్రం గుడ్‌న్యూస్



రాయల్ జర్నలిజం ప్రతినిధి (గుంటూరు) అక్టోబర్ 15: నగరంలోని శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. గుంటూరు వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. నగరంలోని శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. రూ.98కోట్లు మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి నితిన్గడ్కరీ వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్లో ఆయన పోస్ట్ చేశారు. గుంటూరులో ఈ ఫ్లైఓవర్ ఇరుకుగా మారడంతో శంకర్ విలాస్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫ్లైఓవర్ నిర్మిస్తామని ఎన్నికల సమయంలో అప్పటి తెదేపా లోక్సభ అభ్యర్థి, ప్రస్తుత కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. సమస్యను ఇటీవల నితిన్ గడ్కరీ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పెమ్మసాని చొరవతో కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యాయి.

**గడ్కరీకి చంద్రబాబు కృతజ్ఞతలు**

రాష్ట్రంలో రోడ్లు, గుంటూరులో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్ఎఫ్ పథకం కింద రాష్ట్రంలో 200.6 కిలోమీటర్ల మేర 13 రాష్ట్ర రహదారులకు రూ.400 కోట్లు మంజూరయ్యాయని సీఎం వివరించారు. గుంటూరులో వంతెనకు రూ.98 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కేటాయింపులు ఏపీ అభివృద్ధి, పురోగతికి మరింత ఉపయోగపడతాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 20లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు.. ఏపీ కేబినెట్ ముందుకు 6 కొత్తపాలసీలు?




అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు మంత్రివర్గ సమావేశంలో చర్చకు రానున్నాయి. రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంపై బుధవారం జరిగే కేబినెట్ చర్చించనుంది.రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించింది.రానున్న 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా నూతన పాలసీ రూపొందించారు. మొత్తం 10 శాఖల్లో నూతన విధానాలను అధికారులు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి వరుస సమీక్షలతో పలు శాఖల్లో నూతన విధానాలపై కసరత్తు కొలిక్కి వచ్చింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమల్లోకి తెచ్చేలా కొత్త పాలసీల రూపకల్పన చేశారు. జాబ్ ఫస్ట్ (ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యం) అనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం పాలసీలను సిద్ధం చేసింది.పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, పొరుగు రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలతో కొత్త పాలసీలు రూపొందించారు. బుధవారం జరిగే కేబినెట్ సమావేశం ముందుకు దాదాపు 6 ప్రభుత్వ నూతన పాలసీలు వచ్చే అవకాశం ఉంది. పారిశ్రామిక అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులు తదితర పాలసీలు క్యాబినెట్ ముందుకు తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇవ్వాలని ఇండస్ట్రియల్ పాలసీలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో కసరత్తు చేశారు. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ఎంఈ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. విద్యుత్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉండేలా క్లీన్ ఎనర్జీ పాలసీని రూపొందించారు.

# భీమవరంలో సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు

భీమవరం, రాయల్ జర్నలిజం అక్టోబర్ 15: మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా అరంగేట్రం చేసి తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులు యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ అని, ఎన్నో హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారని మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాము అన్నారు. భీమవరం ఉండపల్లి కాంప్లెక్స్ లో భీమనరం మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సాయి ధరమ్ తేజ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. రాము మాట్లాడుతూ మన రక్షణ కోసం పని చేసిన పని చేస్తున్న ఆర్మీ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం సాయి ధరమ్ తేజ్ అందించాలని అనుకోవడం గొప్ప విషయమని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతీరోజూ రక్షణ కోసం కష్టపడుతున్న బాధ్యత గల ఏపీ, తెలంగాణ పోలీసులకు విరాళం ఇస్తానని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముందుగా కేక్ స్వీట్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో కోపర్తి కోటి, మదాసు బాబీ, తోట శేషు, యడపల్లి రాంబాబు, యాతం స్వామి, సుంకర చందు, బొంతు శ్రీను, పీ కళ్యాణ్, మునగల సంజయ్ పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా పరిష్కార తీరు ఉండాలి

**ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపండి**

**అర్జీల పరిష్కార తీరు నాణ్యతగా వుండాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 81 వినతులు రాక**



ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 14 : అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ ఓ డి.పుష్పమణి ,డిఆర్డీఏ పీడి ఆర్ . విజయరాజు,ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి,కె.భాస్కర్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం పీజీఆర్ఎస్ కు ప్రజల నుంచి 81 వినతులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీలకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా..**
**ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..**

ద్వారకా తిరుమల మండలం సంద్రుగుంటకు చెందిన చిగురుపాటి మోహన్ రావు అర్జీనిస్తూ తనకు తెలియకుండా తన పిల్లలు ఇల్లు తాకట్టు పెట్టి మోసం చేశారని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్, ద్వారకాతిరుమల సబ్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. శనివారం పేటకు చెందిన బొడ్డు రామానుజయ వినతిపత్రం ఇస్తూ 26వ డివిజన్ శనివారపేట కుమ్మరి గొయ్యి రోడ్డుపై అక్రమంగా షాపులు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.కామవరపుకోట మండలం తడికలపూడికి చెందిన దొడ్డి శివ నాగమల్లేశ్వరి అర్జీనిస్తూ తనకు వివాహమై 20 సంవత్సరాలు అయిందని, ఇద్దరు కుమారులు ఉన్నారని అయితే తన భర్త మద్యానికి అలవాటు పడి చిత్రహింసలు పెడుతూ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని వాపోయింది, తన కుటుంబ పోషణార్థం తన భర్త నుంచి భరణం ఇప్పించాలని, రక్షణ కల్పించాలని కోరారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ పిడిని ఆదేశించారు. చింతలపూడి మండలం కాంచనగూడెం కు చెందిన బోయిన అక్కమ్మ వినతిపత్రం ఇస్తూ ప్రగడవరంలో తమ భూమిని మల్లయ్య గూడెం చెందిన వారు ఆక్రమించారని ఈ విషయంపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముసునూరు మండలంలో రోడ్లు,డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం



ముసునూరురాయల్ జర్నలిజం, అక్టోబర్ 14 : ముసునూరు మండలం త్రాగునీరు, డ్రైనేజ్, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి ప్రజలకు హామీ ఇచ్చారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలో 15. 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 5 సిసి రోడ్ల పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, రోడ్లు పాడై పోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేదని ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయత్రీ రాజ్ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. పాడైన రోడ్ల స్థానంలో కొత్తగా రోడ్లు నిర్మిస్తానని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయడమే 'పల్లె పండుగ' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఇళ్లవద్దకు వెళ్లిన మంత్రి పార్థసారథి సాధారణ వ్యక్తిలా వారి ఆరుబయట గట్టుపై కూర్చొని వారి సమస్యలను మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకోవడం చూసిన ప్రజలు మంత్రి నిరాడంబరతను చూసి ఆశ్చర్యపోయారు. అనంతరం గ్రామంలోని షిర్డీ సాయిబాబా దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. దేవాలయ చైర్మన్ పి . నరసింహారావు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 50 వేల రూపాయల విరాళాన్ని మంత్రి పార్థసారథికి అందించారు. ఈ సందర్భంగా నరసింహారావును మంత్రి పార్థసారథి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల అధికారులు, కూటమి నాయకులు , గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిర్దిష్టమైన సమాజ సేవలకు స్పూర్తి రాయప్రోలు

భీమవరం, అక్టోబర్ 15:చైతన్య భారతి నాటక పరిషత్ కార్యనిర్వహణ కార్యదర్శి, కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు రాయప్రోలు శ్రీనివాస్ మూర్తి పుట్టినరోజు వేడుకలను చైతన్య భారతి, కృష్ణ మహేష్ బాబు అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నిర్దిష్టమైన సమాజ సేవలకు స్పూర్తి రాయప్రోలు శ్రీనివాస్ మూర్తి అని అన్నారు.డా.కట్రెడ్డి సత్యనారాయణ గారు మాట్లాడుతూ రాజకీయ పదవుల్లో లేకపోయినా ఇంతమంది అభిమానులు ఈ విధంగా నిర్వహిం చడం ఆయన ప్రజల గుండెల్లో కొలువున్నారనడానికి సాక్ష్యం అన్నారు.పాలకొల్లుచైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్, సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమవరంలో కృష్ణ విగ్రహం ప్రతిష్ఠకు రాయప్రోలు ఎంతో కృషి చేశారని, రాయప్రోలు సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం రాయప్రోలు శ్రీనివాస్ మూర్తిని సత్కరించారు.

# అత్తాకోడళ్లపై అత్యాచారానికి ఒడిగట్టిన కిరాతకులు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలపై అక్కడికి వచ్చారు. ఆ శబ్దానికి నిద్రలేచిన తండ్రీకుమా రులు.. 'ఎవరు మీరు' అని ప్రశ్నించగా, చంపుతామంటూ వారిని కత్తులతో బెదిరించారు. లోపల నిద్రిస్తున్న అత్త, కోడలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం వాహనాలపై పారిపోయారు.

**సీసీ కెమెరాలు ధ్వంసం చేసి..**

నిందితులు గతంలో దారిదోపిడీలు, అత్యాచారలకు పాల్ప డేవారు. ఆ క్రమంలోనే ఊరిబయట పేపరు మిల్లు వద్ద ఒంటరిగా ఉన్న కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ముఠా మొదట రేకుల షెడ్డు వద్దకు వెళ్లి, అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసింది. తర్వాత బాధితులను బెదిరించి దారుణానికి ఒడిగ ట్టింది. సీసీ కెమెరాలను ధ్వంసం చేసే క్రమంలో ఓ నింది తుడి దృశ్యాలు వాటిలో రికార్డయ్యాయి. పోలీసుల దర్యా ప్తునకు అవే ఆధారంగా మారాయి. ఈ ఘటన వెలు గులోకి రాగానే శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లోని పోలీసుస్టేషన్లను అప్రమత్తం చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేశారు.

# బలహీన వర్గాల బాధల నుండి పుట్టుకొచ్చిందే దళిత ప్రజా సమితి

**మొదటి వార్షికోత్సవ వేడుకలో అధ్యక్షులు కాపుదాసి రవిని ప్రశంసించిన వక్తలు**

ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 14 : దళిత ప్రజా సమితి దళితుల పక్షాన పోరాటం చెయ్యటంలో లాభాపేక్ష లేకుండా పోరాటం చేస్తుందని మాజీ ఇంకమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ చాగంటి సంజీవ్ పేర్కొన్నారు. స్థానిక లేడీస్ క్లబ్ నందు దళిత ప్రజా సమితి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏరికిపాటి విజయ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతి థిగా మాజీ ఇంకమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ చాగంటి సంజీవ్ పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్కి నివాళి అర్పించారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన చాగంటి సంజీవ్ మాట్లాడుతూ దళిత ప్రజా సమితి దళితుల పక్షాన పోరాటం చేయ్యటంలోహా లాభాపేక్ష లేకుండా పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.






దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లోహా దళితులపై జరుగుతున్న దాడులపై ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని లేకుంటే రానున్న కాలంలో మనుగడ కోల్పోయే పరిస్థితి ఉందని అట్లాంటి సమయంలో వెనుకంజ వేయకుండా పోరాటం చెయ్యటానికి దళిత ప్రజా సమితి ఎప్పుడు ముందుంటుందని ,బడుగు బలహీన వర్గాల ప్రజల బాధలలో నుండి పుట్టుకొచ్చిందే దళిత ప్రజా సమితి అని ఆయన తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రలను అందించారు.కార్యక్రమంలో మెండెం సంతోష్ కుమార్,ఏస్. సి,ఎస్.టిహా విజిలెన్స్ మెంబర్ తోకల రాజేష్, మంచెల్ల ఇస్సాక్,మత్తె బాబీ,గుంపుల సత్యకృష్ణ, పోట్ల విజయ కుమారి,కర్ణికోటి దిలీవ్,స్వరూప రాణి ,రాపాక.రాజు, పలువురు ప్రముఖులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

సీతానగరం (రాయల్ జర్నలిజం )దేశం కోసం అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేని నేటి యువత ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం నాడు అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం నందం గనిరాజు జంక్షన్ వద్ద యాంకర్ చోటు ఆధ్వర్యం లో నిర్వహించిన జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఏపీ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.కే విశ్వేశ్వర రెడ్డి,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, సీసీసీ ఛానల్ ఎండి పంతం కొండలరావు, తదితరులు పాల్గొని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ పేదరికం నుంచి భారత అత్యున్నత పదవికి ఎదిగిన కలాం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు.అంతరిక్ష శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు అలం కరించి నప్పటికీ నిరాడంబర జీవితాన్ని కొనసాగించి రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం అని ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తోందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో తనదైన



ముద్ర వేసుకుని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు తెచ్చుకోవడం జాతికి గర్వకారణమన్నారు.యాంకర్ చోటు తన సొంత ఖర్చులతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి ఏ.పీ.జే అబ్దుల్ కలాం విగ్రహాన్ని మన రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసి యువతకు ప్రేరణగా నిలిచారని, ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి,జయంతి రోజున క్రమం తప్పకుం డా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కల్పించడం తో పాటు విద్యార్థులను ఆ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసి మహనీయుల యొక్క స్ఫూర్తిని నింపుతున్నారన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ జన నాయకులు బోడా వెంకట్, ఆదిత్య విద్యాసంస్థల ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ నాగేశ్వర రావు,ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి: కోన



మండపేట(రాయల్ జర్నలిజం) :జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లోనూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కోకన్వీనర్ కోన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పూరందేశ్వరి సూచనలతో కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు ఆధ్వర్యంలో పట్టణాలు, పల్లెలు గ్రామ గ్రామాన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా కలసి ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీ వరకూ బిజెపి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ నెల 15 తేది దాటిన తర్వాత బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని కోన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల కలవారికి చేయూతనివ్వడం జరుగుతుందని అన్నారు. బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలాల వారీగా ఉన్న ప్రముఖ కార్యకర్తలందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోన పిలుపునిచ్చారు.

# అత్యాధునిక పరికరాలు...వందబెడ్లతో న్యూరో స్టార్ రెండవ భవనం ప్రారంభం



కాకినాడ ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 14 : కాకినాడలో ప్రఖ్యాత న్యూరో హాస్పిటల్ అయిన న్యూరోస్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 100 బెడ్లతో కూడిన తమ రెండవ నూతన భవనాన్ని డా. అశోక్ కుమార్ ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్ ఈ దసరా సందర్భంగా 13వ తేదీన హాస్పటల్ అధినేత డా.ఎం.అశోక్ (న్యూరో సర్జన్ ) సమక్షంలో అతిరథ మహారథుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం.పీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఉదయ్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తనయుడు పంతం సందీప్ రాజకీయ ప్రముఖులు, ప్రముఖ డాక్టర్లచే అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ జరిగింది.ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులను డా. ఎం.అశోక్ సత్కరించి ఆహ్వానం పలికారు. మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల,డి జీ.వి.ఎన్.బి.ఆర్ శాస్త్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డా.అశోక్ కుమార్ (న్యూరో సర్జన్) మీడియాతో మాట్లాడుతూ న్యూరోస్టార్ హాస్పిటల్ అన్ని రకాల వైద్య సేవలు 24/7 అందించడంలో ఎల్లప్పుడూ ముందుండి గత నాలుగు ఏళ్ళుగా ఎన్నో రకాల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు,ఎన్నో రకాల స్ట్రోక్ కేసులు,ముఖా దవడ సంబంధిత గాయాలు,అన్ని రకాల ఆర్థో సర్జరీలు,ప్లాస్టిక్ సర్జరీలు, సాధారణ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.ప్రజలకు అతి తక్కువ ఖర్చులోనే అత్యాధునిక సేవలు అందించడంలో న్యూరోస్టార్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.అదే స్ఫూర్తితో ప్రజల ఆశీర్వాదంతో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి అందులో 100 బెడ్లు ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి అధునాతన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక పరికరాలు (లేటెస్ట్ ఎక్విప్మెంట్స్ ) ఏర్పాటు చేసి ఆరు ఆపరేషన్ థియేటర్స్, 40 ఐసియు బెడ్స్,సిటి స్కాన్ లాంటి అడ్వాన్స్ ఎక్విప్మెంట్స్ పొందిపరిచి అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించడానికి న్యూరో స్టార్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజకీయ నాయకులకు ప్రముఖులకు, వైద్యులకు హాజరైన ప్రజలకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్లోబల హ్యాండ్ వాష్ డే



సీతానగరం (రాయల్ జర్నలిజం ) మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రాజు పాల్గొని విద్యార్థులు చేతులు శుభ్రత ఎలా పాటించాలో తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎం. వీరభద్రం రావు, ఉపాధ్యాయులు కె. సతీష్ బాబు, మెడికల్ సిబ్బంది సలీమ, మునిషా, ఆశ వర్కర్ కుమారి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో పలువురు మహిళలు చేరిక



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం:జిల్లా ఇంచార్జ్ శివాజీ మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శరదా దేవి ఆధ్వర్యంలో వివిధ మహిళలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ శివాజీ ని హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ పట్నాల శ్రీనివాస్ పుష్పగుచ్చంతో అభినందించారు పిమ్మట మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీ వడియార్ బెజవాడ రంగా అబ్దుల్లా షరీఫ్ వివిధ విభాగాల అధ్యక్షులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హర్యానాలో బిజెపి విజయం పట్ల అనపర్తిలో సంబరాలు



అనపర్తి (రాయల్ జర్నలిజం) హర్యానాలో బిజెపి విజయం ప్రధాని నరేంద్రమోడీ సమర్థతకు నిదర్శనమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనపర్తి దేవి చౌక్ సెంటర్ లో హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ విజయం పై బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. బాణసంచా పేల్చారు. సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం, ప్రధానినరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం నికి పెద్దపేట వేశాయి అన్నారు. ఎక్కువ కాలం ఒకటే ప్రభుత్వం ఉండటం వల్ల పరిపాలన సజావుగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు శివరామరాజు, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సిరిసిపల్లి నాగేశ్వరరావు, మల్లిడి కృష్ణారెడ్డి, బాసి, కర్రీ శేషారత్నం, ఓటిమి సూర్య ప్రకాష్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీలో జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు వీళ్లే.. ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి: జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.

**ఆ వివరాలివీ..**

శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం- వంగలపూడి అనిత
పార్వతీపురం మన్యం,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ- అచ్చెన్నాయుడు
విశాఖపట్నం- డోలా బాలవీరాంజనేయస్వామి
అల్లూరి సీతారామరాజు- గుమ్మిడి సంధ్యారాణి
అనకాపల్లి- కొల్లు రవీంద్ర
కాకినాడ- పొంగూరు నారాయణ
తూర్పుగోదావరి- నిమ్మల రామానాయుడు
ఏలూరు- నాదెండ్ల మనోహర్
పశ్చిమగోదావరి, పల్నాడు- గొట్టిపాటి రవికుమార్
ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్
కృష్ణా- వాసంశెట్టి సుభాష్
గుంటూరు- కందుల దుర్గేష్
బాపట్ల- కొలుసు పార్థసారథి
ప్రకాశం- ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు- ఎన్ఎండీ ఫరూక్
నంద్యాల- పయ్యావుల కేశవ్
అనంతపురం- టీజీ భరత్
శ్రీసత్యసాయి, తిరుపతి- అనగాని సత్యప్రసాద్
వైఎస్ఆర్- ఎస్.సవిత
అన్నమయ్య- బీసీ జనార్దన్‌రెడ్డి
చిత్తూరు- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# కేరళ మహిళ అప్పు తీర్చిన బిలియనీర్



న్యూఢిల్లీ : ఆసరా కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కేరళ మహిళకు బిలియనీర్ ఒకరు ఆపన్నహస్తం అందించారు.ఆమె అప్పుకట్టి, మరో పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆయనే లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ . ఈ వ్యాపారవేత్త చూపిన ఉదారతపై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం..కేరళలోని నార్త్ పరవుర్‌కు చెందిన సంధ్య అనే మహిళ, ఆమె భర్త ఇంటి నిర్మాణం కోసం ఒక ప్రైవేటు సంస్థలో రుణం తీసుకున్నారు. 2019లో రూ.4 లక్షల అప్పు చేశారు. అయితే రెండేళ్ల తర్వాత పిల్లల్ని భార్యను వదిలేసి ఆ భర్త వెళ్లిపోయాడు. దాంతో ఆ అప్పు భారం మొత్తం ఆమెపై పడింది. వడ్డీలు పెరిగి రూ.8 లక్షలైంది. ఆ మొత్తం చెల్లించాలంటూ ఆమెకు నాలుగుసార్లు వార్నింగ్ ఇచ్చామని సదరు సంస్థ వెల్లడించింది. తర్వాత చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. బతుకుదెరువు కోసం ఒక దుస్తుల దుకాణంలో పనిచేస్తోన్న ఆమె.. ఇటీవల పనిలోకి వెళ్లిన తర్వాత రుణం ఇచ్చిన సంస్థ ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంది. ఆ విషయం తెలిసిన ఆమె.. తన సామాన్లు తీసుకుంటామని అభ్యర్థించినా వారు అంగీకరించలేదు. దాంతో వారు కట్టుబట్టలతో రోడ్డుపై నిలబడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం స్థానికుల్లో ఆగ్రహం తెప్పించింది.ఆ స్టోరీ అంతా మీడియాలో ప్రసారం కావడంతో విషయం యూసఫ్ అలీ దృష్టికి చేరింది. ఆయన తన సిబ్బందిని పంపి రుణం మొత్తం చెల్లించడమే కాకుండా, ఆమెకు రూ. 10లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందజేశారు. ఈ బిలియనీర్ చేసిన సహాయం ప్రతిఒక్కరినీ కదిలించింది. దీనిపై సంధ్య మీడియాతో మాట్లాడుతూ.. తన కుటుంబాన్ని దుర్భరస్థితి నుంచి బయటపడేసిన యూసఫ్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇటీవలకాలంలో ఈ లులు ఛైర్మన్ స్టోరీలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఎప్పటికప్పుడు తన అభిమానులకు బిగ్ సర్‌ప్రైజ్‌లు ఇస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల ఒక అభిమానికి ఖరీదైన వాచ్ ఇచ్చారు. అలాగే ఒక యువతి ఈ బిలియనీర్‌తో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తుండగా అది గమనించిన అలీ ఆమె దగ్గరకు వచ్చి, నవ్వుతూ సరదాగా ఫోటోకు పోజులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

# అమెరికా కొత్త అధ్యక్షులు ఎవరో తేల్చిన రాజకీయ జోష్యం.. 40 ఏళ్లలో ఎన్నడూ తప్పు చెప్పని లిచ్‌మన్



న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరుగనున్నాయి. దీంతో అభ్యర్థులు తుది విడత ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. అన్నివర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.మరోవైపు సర్వే సంస్థలు కాబోయే అధ్యక్షులు ఎవరు అనే అంశంపై ప్రజల నాడి పట్టే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ సర్వే సంస్థల అంచనాలకు ఓటరు నాడి చిక్కడం లేదు. ప్రధాన పోటీ అధికార డెమొక్రటిక్ పార్టీ, విపక్ష రిపబ్లిక్ పార్టీ మధ్యనే ఉంది. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్.. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై స్వల్ప ఆధిక్యం కనబరుస్తున్నారు. ఈ ఆధిక్యంకుడా తాజాగా ఇంకా తగ్గింది. ఇలాంటి ఉత్కంఠ నేపథ్యంలో అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్, రాజకీయ శాస్త్రవేత్త అలన్ లిచ్‌మన్ సంచలన జోష్యం చెప్పారు. అమెరికా మొదటి మహిళా అధ్యక్షురాలిగా కమలా హారిస్ బాధ్యతలు చేపడతారని తెలిపారు. అధ్యక్ష ఎన్నికల ఫలితాలను అంచనా వేయడంలో 40 ఏళ్లుగా కచ్చితమైన రికార్డు లిచ్‌మన్‌కు ఉంది.

**13కీ ఫార్ములా**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో అంచనా వేసేందుకు లిచ్‌మన్ 13కీ ఫార్ములను తయారు చేశారు. రష్యన్ జియోఫిజిసిస్టు వ్లాదిమిర్ కీలిస్-బోరోక్‌తో కలిసి 13 కీలలో ఆరు కన్నా ఎక్కువ కీలు అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా వస్తే ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోతారని అంచనా. అంతకన్న తక్కువ వస్తే అధికార పార్టీ అభ్యర్థి గెలుస్తారని ఈ ఫార్ములా చెబుతుంది. ప్రొఫెసర్ లిచ్‌మన్ 1984 నుంచి అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను అంచనా వేస్తున్నారు. అన్ని ఎన్నికల్లోనూ ఆయన అంచనాలు నిజమయ్యాయి.

**వ్యతిరేకంగా 4 కీలే..**

13కీ ఫార్ములాలో ప్రస్తుతం అధికారంలో ఉన్న డెమొక్రటిక్ పార్టీకి వ్యతిరేకంగా కేవలం 4 కీలు మాత్రమే ఉన్నాయి. 9 కీలు అనుకూలంగా ఉన్నాయి. అంటే ఎన్నికల్లో కమలా హారిస్ విజయం సాధిస్తారని లిచ్‌మన్ అంచనా వేశారు. ఇక రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌కు తిరిగి రాలేరని తెలిపారు. డెమొక్రాట్లు 2022లో యూఎస్ హౌస్ సీట్లు కోల్పోవడం వలన ఒక కీ కోల్పోయారని తెలిపారు. సిట్టింగ్ అధ్యక్షుడు పోటీ నుంచి తప్పుకోవడం ద్వారా మరో 3 కీలు కోల్పోయారని తెలిపారు. అధికార పార్టీ ఓడిపోతుందని చెప్పడానికి ఇంకా 2 కీలు తక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మొదటి మహిళా అధ్యక్షురాలు కమలా హారిస్ అవుతారని లిచ్‌మన్ వెల్లడించారు.

# మహిళలకు భారీ గుడ్ న్యూస్.. కొత్త స్కీమ్.. అకౌంట్లకు ప్రతి నెలా రూ.2,100



న్యూఢిల్లీ : మహిళలు, బాలికల సంక్షేమం, శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా, మహిళా సాధికారతను పెంచేందుకు వినూత్న స్కీమ్‌లను ప్రవేశ పెడుతున్నాయి.మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీలేని రుణాలను అందించడం, తక్కువ వడ్డీకి బిజినెస్ లోన్లు వంటివి వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్నాయి. అయితే దేశంలో త్వరలోనే మహిళల కోసం కొత్త స్కీమ్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. మహిళలకు నెలవారీగా ఆర్థిక భృతిని ఇచ్చేందుకు 'గోగో దీదీ స్కీమ్' రానుంది. మరి ఈ స్కీమ్ ఎలాంటి ప్రయోజనం అందించనుంది? ఎవరు అర్హులు? ఎప్పటినుంచి అమలులోకి వస్తుందనే విషయాలు తెలుసుకుందాం.

**ఏడాదికి రూ. 25 వేలు**

జార?ండ్ రాష్ట్రంలో ఈ 'గోగో దీదీ స్కీమ్' అమలు కానుంది. అయితే, ఈ స్కీమ్‌ని కేంద్ర ప్రభుత్వమో లేక రాష్ట్ర ప్రభుత్వమో ప్రకటించలేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే మహిళల కోసం ఈ పథకాన్ని తీసుకొస్తామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. ఈ స్కీమ్‌లో భాగంగా ప్రతి నెల మహిళలకు రూ. 2100 వారి ఖాతాలో జమవుతాయి. ఇలా, ప్రతి సంవత్సరం దాదాపు రూ. 25 వేలు ఆడపడుచులకు అందుతాయి.అప్పుడే పుట్టిన ఆడబిడ్డకు సైతం ఈ స్కీమ్‌ని వర్తింపజేయనుంది. అయితే, జార?ండ్ రాష్ట్రంలోని మహిళలకు మాత్రమే ఈ స్కీమ్ వర్తిస్తుంది. దీంతోపాటు కుటుంబంలో ఏ ఒక్క సభ్యుడికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదు. పైగా, కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 3 లక్షలకు మించకూడదు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే గోగో దీదీ స్కీమ్ ప్రయోజనాలు అందుతాయి.

**బీజేపీ తీర్మాన పత్రం..**

జార?ండ్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలు ఆ రాష్ట్రంలో పాగా వేయాలని చూస్తున్నాయి. దీంతో తమ మ్యానిఫెస్టోలపై కసరత్తులు ప్రారంభించాయి. మహిళామణుల ఓట్లను గంపగుత్తగా రాబట్టుకునేందుకు బీజేపీ సైతం వినూత్న పథకానికి నాంది పలికింది. గోగో దీదీ పథకం కింద మహిళలకు నెలవారీగా ఆర్థిక భృతిని కల్పించనున్నట్లు వెల్లడించింది. బీజేపీ విడుదల చేసిన తీర్మాన పత్రంలో ఈ స్కీమ్‌కి సంబంధించిన విధివిధానాలను వెల్లడించింది.

**ఓటమి ఎరుగని ప్రచారాస్త్రం!**

గోగో దీదీ స్కీమ్ అనౌన్స్‌మెంట్‌తో మహిళల ఓట్లు బీజేపీకి భారీగా పడనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాల అనుభవాలను ఉదాహరణగా చెబుతున్నారు. మహిళలకు నెలవారీగా ఆర్థిక భృతి కల్పిస్తామని కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీబీ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించాయి. ఈ అంశాన్నే ప్రచారాస్త్రంగా మలుచుకొని మహిళల ఓట్లను భారీగా దండుకొని ఆయా పార్టీలు అధికారంలోకి వచ్చాయి.

# నల్లగొండకు బైపాస్ రోడ్డు



హైదరాబాద్ : నల్లగొండ పట్టణం నుంచి వెళుతున్న జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఎన్‌హెచ్-565పై నకిరేకల్ నుంచి నాగార్జునసాగర్ దారిలో బైపాస్ రోడ్డు నిర్మాణం కానుంది. ఈ దారిలో 14 కిలోమీటర్ల మేర 4 లేన్లుగా బైపాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ బైపాస్ రోడ్డు కోసం రూ. 516 కోట్లు మంజూరు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఎన్‌హెచ్-565 రహదారి తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లను కలిపే ముఖ్యమైన జాతీయ రహదారి అని, ఇది తెలంగాణలోని నకిరేకల్ వద్ద ఎన్‌హెచ్-65ని కలుస్తుందని తెలిపారు. ఈ రహదారి నల్లగొండ, మాచర్ల, ఎర్రగొండపాలెం, కనిగిరి వంటి పట్టణాల నుంచి వెళుతుందని గడ్కరీ వివరించారు.ఈ రోడ్డు నిర్మాణంతో నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడుతుందని, నకిరేకల్-నాగార్జునసాగర్ మధ్య మెరుగైన కనెక్టివిటీకి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కాగా, నల్లగొండకు బైపాస్ రోడ్డు మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎందరో ప్రయాణికుల ప్రాణాలను హరిస్తున్న ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్డు ఎంతో కీలకమైనదన్నారు. నల్లగొండ పట్టణానికి ఇబ్బందిగా మారిన ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు బైపాస్ రోడ్డు మంజూరు కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విశేషంగా కృషి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ట్వీట్‌కు కోమటిరెడ్డి రీట్వీట్ చేశారని మంత్రి కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

# ఆర్టీసీ బస్సు బోల్తా.. వృద్ధురాలి మృతి



చింతలపూడి : వారంతా తెల్లవారుజామున ఆర్టీసీ బస్సులో గాఢ నిద్రలో ఉన్నారు. ప్రయాణంలో బస్సు ఒక్కసారిగా కుదుపునకు గురైంది.దాంతో ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడి, ఊపిరాడక విలవిల్లాడారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ప్రైవేట్ బస్సులోని ప్రయాణికుల సాయంతో కొందరు ప్రమాదం నుంచి బయటపడగా.. ఓ వృద్ధురాలు మృతి చెందారు. ఈ ఘటన ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. హైదరాబాద్‌లోని జీడిమెట్ల నుంచి ఆదివారం రాత్రి 36 మంది ప్రయాణికులతో ఏలూరు డిపోనకు చెందిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ఏలూరు బయలుదేరింది. సోమవారం ఉదయం 4:30 గంటల సమయంలో పోతునూరు వద్దకు రాగానే ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఆ ప్రాంతంలో మలుపు కూడా లేదు. దాంతో నిద్రలో ఉన్న ప్రయాణికులంతా ఒకరిపై ఒకరు పడిపోవడంతో హాహాకారాలు మిన్నంటాయి. ఆ సమయంలో అటు వైపు వచ్చిన ఓ ప్రైవేట్ బస్సు డ్రైవర్.. ప్రమాదాన్ని గమనించి బస్సు ఆపాడు. అందులోని వారు బోల్తాపడిన ఆర్టీసీ బస్సు వెనుక అద్దం పగులగొట్టి ఒక్కొక్కరిని అతికష్టం మీద బయటకు తీశారు. వీరిలో ఏలూరుకు చెందిన పి.విమలాబాయ్(74) చెయ్యి విరిగి కింద పడిపోయారు. ఆమెతో పాటు గాయపడిన మరో 17 మంది ప్రయాణికులను చింతలపూడి ఏరియా ఆసుపత్రికి తీసుకెళుతుండగా.. విమలాబాయ్ మార్గంమధ్యలో చనిపోయారు. క్షతగాత్రుల్లో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఏలూరుకు తరలించారు. ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ క్షతగాత్రులను పరామర్శించారు.కుమార్తెను చూసి వస్తూ..: నాలుగో కుమార్తెను చూసొద్దామని విమలాబాయ్ ఆమె ముగ్గురు కుమార్తెలతో కలిసి ఇటీవల హైదరాబాద్ వెళ్లి తిరిగి ఏలూరు వస్తుండగా మృతిచెందారు. కళ్ల ముందే చెయ్యి విరిగి తీవ్ర రక్తస్రావం, నొప్పితో విలవిల్లాడుతూ చనిపోయిన తల్లిని చూసి ముగ్గురు కుమార్తెలు బోరున విలపించారు.

# నెల్లూరు వేలంలో మద్యం దుకాణాలు దక్కించుకుని, అనుచరులకు ఇచ్చేసిన మంత్రి నారాయణ



అమరావతి : ఏపీ మద్యం దుకాణాల వేలం ప్రక్రియలో ఊహించినట్టే రాజకీయమే పై చేయి సాధించింది. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఎక్కువ భాగంగా స్థానిక సిండికేట్లకే దక్కాయి. ఈ క్రమంలో నెల్లూరు జిల్లాలో ఓ ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. నెల్లూరులో మద్యం దుకాణాల వేలంలో దరఖాస్తు ఫీజుగా రూ. 2కోట్లను మంత్రి నారాయణ ఖర్చు చేశారు. దాదాపు 100 అప్లికేషన్లను పలు దుకాణాలకు సమర్పించారు.మంత్రి నారాయణ తరపున ఆయన అనుచరులు 100 దరఖాస్తులు సమర్పించారు. వాటిలో మూడు దరఖాస్తులకు లాటరీలో దుకాణాలు దక్కాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన కోసం పనిచేసిన అనుచరుల కోసం నారాయణ స్వయంగా సొంత డబ్బు ఖర్చు చేసినట్టు ప్రచారం జరిగింది. లాటరీలో వచ్చిన మద్యం దుకాణాలను క్రియాశీలకంగా పనిచేసిన అనుచరులకు అప్పగించారు.ఎన్నికల్లో నారాయణ విజయం కోసం పని చేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల కోసం సొంత డబ్బులు రూ. 2 కోట్లతో వేలంలో పాల్గొన్నారు. వీటిలో మూడు దరఖాస్తులకు లాటరీలో దుకాణాలు లభించాయి. దీంతో ఒక్కో దుకాణాన్ని ఆరుగురికి అప్పగించినట్టు నెల్లూరు నాయకులు చెబుతున్నారు.

**ఎన్టీఆర్ జిల్లాలో పెట్రోల్ పంప్ బాయ్‌కు దక్కిన దుకాణం**

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని 80వ నంబరు దుకాణం కోసం ఎన్. రామకృష్ణ అనే వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. గత పదేళ్లుగా పెనుగంచి ప్రోలు పెట్రోల్ బంకులో బాయ్‌గా పనిచేస్తున్నారు. కొంతమంది మిత్రులతో కలిసిదరఖాస్తు చేసుకుంటే లాటరీలో అతడిని అదృష్టం వరించింది.

**ఏపీలో వ్యాపారానికి తెలంగాణ వారికి దుకాణాలు**

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయిలోని 6వ నంబరు దుకాణం, పెనుగంచిప్రోలు లోని 8వ నంబరు దుకాణాలకు లైసెన్సులు తెలంగాణ వాసులకు దక్కాయి. వత్సవాయిలో మూడు దుకాణాల లైసెన్సులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి దక్కాయి. 36వ నంబరు దుకాణం ఖమ్మం జిల్లా బానాపురానికి చెందిన చెరుకుపల్లి సత్యనారాయయణకు, 7వ నంబరు దుకాణం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బండి అనూషకు, 81వ నంబరు దుకాణం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన తల్లపల్లి రాజుకు లభించాయి.

**విజయవాడ దుకాణాలు ఇండోర్ వ్యాపారులకు..**

విజయవాడలోని 14, 18వ నంబరు దుకా ణాలు మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌కు చెందిన రాహుల్ శివరే, ఆర్పిత్ శివరేకు లభించాయి. మచిలీపట్నంలో ఓ దుకాణాన్ని కర్ణాటకకు చెందిన మహేష్ బాతే, మరో దుకాణాన్ని ఢిల్లీ వాసి లోకేశ్ చంద్ దక్కించుకున్నారు. ఒడిశాకు చెందిన మద్యం వ్యాపారులకు శ్రీకా కుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో రెండేసి దుకాణాలు వచ్చాయి.

# రతన్ టాటా మరణించిన మూడు రోజుల తర్వాత శంతను కొత్త పోస్ట్..



న్యూఢిల్లీ : దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా 86 ఏళ్ల వయస్సులో వయోభారంతో అక్టోబర్ 9న కన్నుమూసిన విషయం తెలిసిందే. 1990-2012 మధ్య టాటా గ్రూప్ ఛైర్మన్‌గా పనిచేశారు.వయో సంబంధిత సమస్యల కారణంగా.. టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్ హోదాలో చివరి వరకు కొనసాగారు. దాతృత్వ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే టాటా.. పలు ట్రస్టులకు కూడా నేతృత్వం వహించారు. అయితే కొన్నాళ్లుగా రతన్ టాటాతో పాటు ఒక కుర్రాడు ఎక్కువగా కనిపించాడు. టాటా భుజాలపైనే చేయి వేసి మాట్లాడేంత సాన్నిహిత్యం అతనికి ఉంది. రతన్ టాటా జనరల్ మేనేజర్ కూడా ఆ కుర్రాడే. అతడే శాంతను నాయుడు.శాంతను.. రెండు స్టార్టప్స్ కూడా నడిపిస్తున్నాడు. అయితే రతన్‌కి ఎంతో సాన్నిహిత్యంగా ఉండే శాంతను ఆయన మరణంతో చాలా ఎమోషనల్ అయ్యాడు. రతన్ టాటా మరణించారని తెలిసి సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "మీరు దూరం కావడంతో మన స్నేహబంధంలో తీరని లోటు ఏర్పడింది. ఆ లోటు పూరించడానికి మిగిలిన జీవితమంతా వెచ్చిస్తాను. దు:ఖం ప్రేమకు చెల్లించాల్సిన ధర. గుడ్ బై.. నా ప్రియమైన లైట్‌హైస్ " అని భావోద్వేగంతో పోస్ట్ చేశారు. రతన్ టాటా మరణించిన మూడు రోజుల తర్వాత తన ఇన్‌స్టాలో హృదయ విదారకమైన పోస్ట్ పెట్టాడు. ఆయన లేరని తాను నమ్మలేకపోతున్నట్టుగా చెప్పాడు.ఇన్నాళ్లకి ఆయనతో అనుభూతులు గుర్తు చేసుకునే అవకాశం లభించింది.అతనికి మళ్లీ నవ్వే అవకాశం ఇవ్వలేను అనే విషయాన్ని అంగీకరించలేకపోతున్నాను అని శాంతను తన పోస్ట్‌లో రాసారు. రతన్ టాటా అంత్యక్రియల సమయంలో 31 ఏళ్ల శంతను నాయుడు చాలా ఏడుస్తూ కనిపించారు. రతన్ టాటా మృతి తర్వాత తనకు తెలియని వ్యక్తుల నుండి సంతాపం తెలియజేస్తూ పలు సందేశాలు అందాయని , అయితే ఇలాంటి సమయంలో తనకు బలం ఇచ్చినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేశాడు శాంతను. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిన ముంబై పోలీసులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు శాంతను.మహారాష్ట్ర పుణెలోని తెలుగు కుటుంబంలోనే 1993లో జన్మించాడు శాంతను నాయుడు. ఇతడి తండ్రి అప్పట్లో టాటా మోటార్స్‌లో పనిచేసేవారు.

# కళ్లు జిగేల్‌మనిపిస్తున్న వందేభారత్ స్లీపర్



అమరావతి : ప్రపంచంలోనే అతిపెద్ద నెట్ వర్క్ కలిగిన రైల్వే వ్యవస్థలో నాలుగో స్థానంలో ఉన్న భారతీయ రైల్వే గతిని వందేభారత్ రైళ్లు మారుస్తాయని ప్రభుత్వం నమ్మకంతో ఉంది. ఈ సిరీస్ లోనే వందేభారత్ స్లీపర్ బెర్త్ రైలు త్వరలోనే పట్టాలెక్కబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు వందేభారత్ రైళ్లు తక్కువ దూరం ఉన్న నగరాల మధ్య తిరుగుతుండగా, వందేభారత్ స్లీపర్ మాత్రం వెయ్యి కిలోమీటర్ల పైబడిన నగరాల మధ్య తిరగబోతున్నాయి. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేందుకు ఇవి సిద్ధమవుతున్నాయి. తయారీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్లీపర్ పై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో మరిన్ని రైళ్లను తయారుచేయబోతున్నారు. దేశం మొత్తంమీద 14 మార్గాల్లో వీటిని నడిపే ఆలోచనలో రైల్వే ఉంది. భద్రతా ప్రమాణాలన్నీ అత్యాధునిక స్థాయిలో ఉన్నాయి. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇవి తయారయ్యాయి. వందేభారత్ స్లీపర్ రైలును ఆస్టెనిటిక్ స్టెయిన్ లెస్ స్టీల్ తో తయారుచేశారు. తలుపులన్నీ ఆటోమేటిక్ పద్ధతిలో తెరుచుకుంటాయి.. మూసుకుంటాయి. టాయ్ లెట్ల నుంచి ఎటువంటి దుర్వాసన రాదు. అందుకు ప్రత్యేక వ్యవస్థను ఉపయోగించారు. లోకోపైలెట్ తో మాట్లాడేందుకు ఆడియో వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఒక్కో బెర్తు ఒక్కో రంగులో ఉంటుంది. కింద, పైన ఉండే బెర్తులు బూడిద రంగంలో ఉంటే, మధ్యలో ఉండే బెర్తు నారింజ రంగులో ఉంటుంది. బెర్తుల దగ్గర మొబైల్ ఫోన్లు పెట్టుకునే బాక్సులు, మ్యాగ జైన్ బ్యాగులు ఏర్పాటు చేశారు. బెర్తులు 6 అడుగుల పొడవుతో ఉంటాయి. సెక్యూరిటీ, రైల్వే సిబ్బంది కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. లోకో పైలెట్ల కోసం కూడా టాయ్ లెట్లను ఏర్పాటు చేశారు. బెర్తుల దగ్గర పుస్తకాలు చదువుకోవడానికి లైట్లు, యూఎస్ బీ ఛార్జింగ్ సౌకర్యం ఉంది. దివ్యాంగులకు సులభంగా ఉండేలా బెర్తులు రూపొందించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అగ్నినిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశారు.

# నార్త్ కరోలినాలో బతుకమ్మ సంబురాలు..



హైదరాబాద్ : తెలంగాణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వారు ఎక్కడున్నా బతుకమ్మను మరిచిపోరు. ప్రపంచంలో ఎక్కడున్నా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. తాజాగా అమెరికాలోని నార్త్? కరోలినా రాష్ట్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దసరా సంబురాలు ఘనంగా చేశారు. ట్రయాంగిల్? తెలంగాణ అసోషియేషన్? (టీటీజీఏ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు 7 వేల మంది హాజరయ్యారు. నార్త్ కరోలినాలో ఉన్న తెలంగాణ వారంతా కలిసి ఈ వేడుకలు నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మను పేర్చారు. అందురు కలిసి ఒక్క చోట చేరి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమం దాదాపు 6 గంటల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సెనేటర్ జేజే చౌదరి పాల్గొన్నారు. టీటీజీఏ అధ్యక్షుడు మహిపాల్ బిరెడ్డి, ఉపాధ్యక్షురాలు భారతి వెంకన్నగారి, ఈవెంట్ డైరెక్టర్ శశాంక్ ఉండీల, సాంస్కృతిక డైరెక్టర్ పూర్ణ అల్లె ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అటు దుబాయ్ లో కూడా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూఏఈ రాజధాని అబుదాబిలో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందుకోసం 3 క్వింటాళ్ల పూలను తెలంగాణ నుంచి అక్కడికి దిగుమతి చేసుకున్నారు. తంగేడు, గునుగుతో బతుకమ్మలు పేర్చారు. ఆడబిడ్డలంతా ఒక్క చోట చేరి బతుకమ్మ ఆడారు. తర్వాత తెలంగాణ పిండి వంటలను అందరికి అందించారు. ఇంగ్లండ్ లో కూడా తెలంగాణ వారు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రీడింగ్‌లో ఉన్న తెలంగాణ వారంతా బతుకమ్మ ఆడి పాడారు. ఈ వేడుకలకు సుమారు వెయ్యి మంది హాజరైనట్లు అధ్యక్షులు విశ్వేశ్వర మంథని, ఉపాధ్యక్షులు ప్రసాద్ అవధానుల చెప్పారు. అంతకు ముందు న్యూజిలాండ్ లోని అక్లాండ్ లో కూడా తెలంగాణ వారు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డలంతా కలిసి ఆడిపాడారు. ఎక్కడికి వెళ్లినా మన సంస్కృతిని మరిచిపోమని పేర్కొన్నారు.

# ఏపీలో జిల్లాలకు ఇన్ ఛార్జ్ మంత్రుల ప్రకటన-పవన్, లోకేష్‌కు మాత్రం నో...!



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఇవాళ అన్ని జిల్లాలకు ఇన్ చార్జ్ మంత్రులను నియమించింది. రాష్ట్రంలోని 26 జిల్లాలకు కేబినెట్ లో ఉన్న 25 మంత్రుల్ని ఇన్ ఛార్జ్ లుగా నియమించారు. దీంతో వారు తమ సొంత జిల్లాలతో పాటు ఆయా జిల్లాలను కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ జాబితాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు కీలక మంత్రి నారా లోకేష్ కు మాత్రం ఏ జిల్లాలను కేటాయించకపోవడం విశేషం. ఏపీలో మంత్రుల్ని పలు జిల్లాలకు ఇన్ చార్జ్ లను నియమించినా పవన్, లోకేష్ కు మాత్రం ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. దీంతో నలుగురు మంత్రులకు రెండేసి జిల్లాల బాధ్యతలు అప్పగించారు. కింజరాపు అచ్చెన్నాయుడుకు మన్యం జిల్లా ఇన్ ఛార్జ్ బాధ్యతలు ఇచ్చారు. దీంతోపాటు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జ్ బాధ్యతలూ అప్పగించారు. అలాగే నిమ్మల రామానాయుడికి తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. గొట్టిపాటి రవికి పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల బాధ్యతలు అప్పగించారు. అనగాని సత్యప్రసాద్ కు సత్యసాయి, తిరుపతి జిల్లాల బాధ్యతలు అప్పగించారు. విజయనగరం జిల్లాకు హోంమంత్రి అనితను, శ్రీకాకుళం జిల్లాకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను, విశాఖ జిల్లాకు బాలవీరాంజనేయస్వామిని, అల్లూరి జిల్లాకు సంధ్యారాణిని, అనకాపల్లి జిల్లాకు కొల్లు రవీంద్రను, కాకినాడ జిల్లాకు నారాయణను, ఎన్టీఆర్ జిల్లాకు సత్యకుమార్ ను, కృష్ణా జిల్లాకు వాసంశెట్టి సుభాష్ ను కేటాయించారు. అలాగే గుంటూరు జిల్లాకు కందుల దుర్గేష్ ను, బాపట్ల జిల్లాకు పార్థసారథిని, ప్రకాశం జిల్లాకు ఆనం రామనారాయణరెడ్డిని, నెల్లూరు జిల్లాకు ఫరూఖ్ ను, నంద్యాల జిల్లాకు పయ్యావుల కేశవ్ ను కేటాయించారు. అనంతపురం జిల్లాకు టీజీ భరత్ ను, కడప జిల్లాకు సవితను, అన్నమయ్య జిల్లాకు బీసీ జనార్ధన్‌రెడ్డిని, ఏలూరు జిల్లాకు నాదెండ్ల మనోహర్ ను, చిత్తూరు జిల్లాకు రాంప్రసాద్‌రెడ్డిని కేటాయించారు.

# స్టార్ హీరోకు ఝలక్, షాక్ లో ఫ్యాన్స్, ఆ సినిమాల కథ కంచికి



న్యూఢిల్లీ : స్యాండిల్ వుడ్ ఛాలెంజింగ్ హీరో దర్శన్ బెయిల్ పిటిషన్ కొట్టివేయడంతో ఆయన అభిమానులు షాక్ అయ్యారు. కర్ణాటకలోని చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి అనే వ్యక్తి హత్య కేసులో హీరో దర్శన్ అరెస్ట్ అయ్యి మూడు నెలలకు పైగా అయ్యింది. కన్నడ హీరో దర్శన్ బెయిల్ పై బయటకు వస్తారని ఆయన అభిమానులకు మూడున్నర నెలలుగా వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఓ సామాన్యుడి హత్య కేసులో ఏ2 నిందితుడైన హీరో దర్శన్ బెయిల్ పిటిషన్ వాదనలు జరుగుతున్నా ఆయనకు మాత్రం బెయిల్ రావడం లేదు. ఛాలెంజింగ్ స్టార్ దర్శన్ కు బెయిల్ రాకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న కుమార్ అడ్డుపడుతూనే వస్తున్నారు. హీరో దర్శన్ ను బెయిల్ మీద బయటకు తీసుకురావాలని ప్రముఖ క్రిమినల్ లాయర్ అనేకవిధాలుగా ప్రయత్నించినా ఏమాత్రం ఫలితం లేకుండా పోతుంది. హీరో దర్శన్ ను బెయిల్ మీద బయటకు తీసుకురావడానికి ఆయన కుటుంబ సభ్యులకు కూడా అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. రేణుకస్వామి హత్య కేసులో హీరో దర్శన్ బళ్లారి సెంట్రల్ జైల్లో ఉన్నాడు. ఇదే హత్య కేసులో ప్రధాన నిందితురాలు, ఏ1 అరోపి అయిన కన్నడ నటి పవిత్ర గౌడ బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉంది. నటి పవిత్ర కూడా హీరో దర్శన్ తో పాటు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించింది. బెంగళూరులోని 57వ సీసీహెచ్ కోర్టులో హీరో దర్శన్ బెయిల్ పిటీషన్ విచారణ జరిగింది. ఆ సందర్భంలో హీరో దర్శన్ తో పాటు పవిత్ర గోడకి బెయిల్ మంజూరు చేయకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న కుమార్ కోర్టుకు మనవి చేశారు. హీరో దర్శన్ బెయిల్ కోసం ఆయన న్యాయవాదులు కూడా వాదనలు వినిపించారు. అయితే హీరో దర్శన్, నటి పవిత్ర గౌడలకు మాత్రం బెయిల్ మంజూరు చేయడానికి కోర్టు నిరాకరించింది.

# పాకిస్థాన్ ప్రధాని విందుకు భారత విదేశాంగ మంత్రి!



దిల్లీ: భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంఘం వార్షిక సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో పాక్ ప్రధాని ఇచ్చే డిన్నర్‌లో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు తెలిసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న తరుణంలో విదేశాంగ మంత్రి పాక్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారు. అనంతరం సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ ఇచ్చే విందులో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా ఆయన పాకిస్థాన్‌లో 24గంటల కంటే తక్కువ సమయమే ఉండనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సమావేశానికి చైనా, రష్యా ప్రధానులు కూడా హాజరుకానున్నారు. ఇందుకోసం చైనా ప్రధాని ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకున్నారు. సభ్యదేశాల నుంచి ముఖ్యులు రానున్న నేపథ్యంలో ఇస్లామాబాద్ మొత్తం భద్రతావలయంలో ఉంది. ఈ ఏడాది ఎస్‌సీవో సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోంది. ఇందులో భాగంగా భారత్‌కూ ఆహ్వానం అందించింది. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం రెండు నెలల క్రిందటే ధ్రువీకరించింది. అయినప్పటికీ.. పాకిస్థాన్‌తో ఎటువంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని స్పష్టం చేసింది. అటు పాకిస్థాన్ కూడా ద్వైపాక్షిక చర్చలపై ఇలాగే స్పందించింది. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబర్‌లో నాటి విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ అఫ్గాన్‌పై ఏర్పాటు చేసిన ఓ సదస్సులో భాగంగా పాక్‌కు వెళ్లారు.

# ఆ కొండల మాటున మళ్లీ డ్రోన్ల చక్కర్లు.. ఎందుకో తెలుసా..?



అమరావతి : అల్లూరి జిల్లా ఏజెన్సీ నుంచి గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు సరికొత్త యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేశారు పోలీసులు. మాయని మచ్చగా మారిన గంజాయిపై. యుద్ధమే ప్రకటించారు. సరికొత్త యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారు. అందుకోసం ఇప్పటికే పాత గంజాయి కేసుల్లో పట్టుబడిన వారు, గంజాయి పంటను సాగు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ దిశగా ఓ వైపు కఠినంగా వ్యవహారిస్తూనే, మరోవైపు అవగాహన కల్పిస్తున్నారు పోలీసులు. గంజాయి పంటను పండించే రైతులను మోటివేట్ చేయడం ద్వారా గంజాయికి దాదాపుగా బ్రేక్ వేయవచ్చన్నది పోలీసుల భావన. ఇప్పటికే ప్రత్యామ్నాయ పంటల వైపు దారి చూపిన పోలీసులు, అధికారులు.. చాలావరకు గంజాయి సాగును కంట్రోల్ చేశారు. కానీ ఇంకా ఎక్కడో అక్రమార్కుల మాటల్లో పడి.. గిరిజనులు మారుమూల ప్రాంతాల్లో సాగు చేస్తున్నట్టు పోలీసులకు ఉప్పందింది. దీంతో ఇక అధునాతన డ్రోన్లను రంగంలోకి దింపారు. కొండలు, లోయలో మధ్య గుట్టుగా సాగుతున్న గంజాయిని గుర్తించే పనిలో పడ్డారు. పంటను సాగు చేస్తున్న వారిపై ఇక నుంచి యాక్షన్ మామూలుగా ఉండదని సాఫ్ట్ గా సూచనలు జారీ చేస్తున్నారు పోలీసులు.

### పోలీస్ అధికారులదే పైచేయి

అధికారులు పై చేయిఅల్లూరు ఏజెన్సీలో గంజాయి సాగుపై దాదాపుగా పోలీసులు, అధికారులు పై చేయి సాధించినప్పటికీ.. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో ఇంకా మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతుందనేది పోలీసులకు వచ్చిన సమాచారం. వాగులతో పాటు కొండ కోనల మధ్య మత్స్యగడ్డ పరివాహక ప్రాంతాల్లో గంజాయి అక్కడక్కడ గుట్టుగా సాగు జరుగుతుందని పోలీసులకు ఇంటలిజెన్స్ సమాచారం. అయితే ఆయా ప్రాంతాలకు పోలీసులు వెళ్లలేని పరిస్థితి. దట్టమైన అడవులు, కొండలు, లోయలతో ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే పోలీసులు ప్రత్యేకంగా సాహసం చేయాల్సిందే. దీంతో ఒకవైపు గిరిజనులకు అవగాహన కల్పిస్తూనే, డ్రోన్లను రంగంలోకి దించారు పోలీసులు.

### సరిహద్దుల్లో ఏపుగా పెరుగుతున్న గంజాయి

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏజెన్సీలోని 11 మండలాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ 11 మండలాలు కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడింది. అయితే ఏజెన్సీలో ప్రధాన సమస్య గంజాయి. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో ఈ గంజాయి ఏపుగా పెరుగుతుంది అనేది నిత్య సత్యం. ఏపీ బోర్డర్లో చాలావరకు గంజాయి సాగు తగ్గించినా.. ఒడిస్సా సరిహద్దుల్లో మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీనికి తోడు అంతరాష్ట్ర స్మగ్లర్లు అల్లూరి మన్యంలో పండే గంజాయి కన్నేసి.. గిరిజనులకు మాయమాటలతో మచ్చిక చేసుకుని, కోట్ల రూపాయల గంజాయిని తరలించిపోతున్నారు.

### గంజాయి యాక్షన్ ప్లాన్..

అల్లూరి ఏజెన్సీ వ్యాప్తంగా.. ఆపరేషన్ గంజాయి సరికొత్త యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నారు పోలీసులు. గంజాయి రవాణా, సాగు చేస్తూ పదేళ్లుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో గంజాయి కేసులు నమోదైన వారిని ఇప్పటికే బైండోవర్ చేశారు పోలీసులు. ఇక ముందు గంజాయి కేసులో పట్టుపడితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్ చేస్తామని, అంతేకాదు రెండు లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. ఒకానొక దశలో ఈ గంజాయి మాకొద్దు బాబు అంటూ.. గిరిజనులు ప్రతిన పూనేలా చేశారు. అయినా.. మళ్లీ మారుమూల ప్రాంతాల్లో గంజాయి మూలాలు కలవర పాటుకు గురిచేస్తున్నాయి.

### రంగంలోకి అధునాతన డ్రోన్లు..

అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో గంజాయి సాగుపై డ్రోన్లతో నిఘా పెట్టారు పోలీసులు. కొండలు, గుట్టలు, లోయల మాటున దాగి ఉన్న గంజాయిని ప్రత్యేకంగా డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నారు పోలీసులు. జిల్లా పోలీస్ సూపరిండెంట్ అమిత్ బర్దర్ ఆదేశాలతో స్వయంగా పాడేరు ఏఎస్పీ ధీరజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసుల బృందం రంగంలోకి దిగారు. కొండల మాటున లోయల్లో గంజాయి సాగుపై నిఘా పెంచారు. గతంలో పాడేరు, హుకుంపేట మండలాల్లో గంజాయి సాగుతున్నట్టు గుర్తించి 9మందిపై ఇటీవల కేసులు పెట్టిన సంగతి తెలిసిందే..!

### ఆ సాగు ఎక్కడెక్కడంటే..!

పాడేరు, హుకుంపేట మండలాల్లో అధునాతమైన డ్రోన్లు సహాయం తో కొండ మూలల్లో ఉన్న గంజాయిని గుర్తించి గంజాయి పంట వేసిన వారిపై చర్యలు తీసుకున్నందుకు సిద్ధమయ్యారు పోలీసులు. గతేడాది ఇదే సీజన్లో పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి.. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పాడేరు, హుకుంపేట మండలాల్లో 8 కేసులు నమోదు చేసి తొమ్మిది మంది పంట వేసిన వారిని అరెస్టు చేశారు. ఇందులో పాడేరు కించూరు పంచాయతీ బొంగజంగి లో ఒక కేసు, తొట్లగొంది లో ఒక కేసు , ఇరాడపల్లి పంచాయతీ సరియపల్లి లో ఒక కేసు గంజాయి రైతుల పైన నమోదు చేశారు. అలాగే హుకుంపేట మండలం లో తీగలవలస పంచాయతి ఒలుబెడ్డ గ్రామంలో రెండు కేసులు , మత్యపురం పంచాయతీ పెదబోరుగుల గ్రామంలో రెండు కేసులు , గన్నేరుపుట్టు పంచాయతీ పోర్లు గ్రామం లో ఒక కేసు నమోదు అయ్యాయి. తాజాగా మళ్లీ పాడేరు హుకుంపేట మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సాధించారు పోలీసులు. అలాగే చింతపల్లి, అరకు ఏజెన్సీ మారుముల ప్రాంతాల పైనా నిఘా పెంచారు.

### మళ్లీ డ్రోన్ల చక్కర్లు

పాడేరు ఏజెన్సీలో మళ్ళీ పోలీసుల డ్రోన్ల చక్కర్లు కొడుతున్నాయి. పాడేరు మండలం సంగోడి, సందిగెడ్డ, సప్పపుట్టు, కించురు, వల్లాయి, బడిమెల, గొండేరు గ్రామాల పరిసర ప్రాంతాలపై ఏరియల్ సర్వే నిర్వహించారు పోలీసులు. కొండల మధ్యలో మారుమూల ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రోన్లతో తనిఖీలు చేశారు. గంజాయి అనర్ధాలపై గిరిజనులకు పోలీసుల అవగాహన కల్పించ్చారు. సాగు, రవాణా, వినియోగానికి దూరంగా ఉండాలని సూచనలు జారి చేశారు. జీవితాల్ని నాశనం చేసే గంజాయి పంటకు గిరిజనులు దూరంగా ఉండాలని, లేకుంటే రైతుల పైన పోలిసు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని అంటున్నారు పోలీసులు.

### మన్యానికి మాయని మచ్చగా మారిన గంజాయి సాగు

అయితే పోలీసులకు ఎన్ఫోర్స్మెంట్ వర్గాలకు పట్టుబడుతున్న వారు గిరిజనులే అయినప్పటికీ.. దీని వెనుక అంతరాష్ట్ర ముఠామే పని చేస్తున్నాయి అన్నది నిఘా వర్గాల సమాచారం. అయినప్పటికీ.. గంజాయిని సాగులోనే తుంచేస్తే.. సరిహద్దులో దాటదనేది పోలీసుల భావన. అందుకే ఇప్పటివరకు గంజాయి సాగు చేస్తున్న రైతులు, స్మగ్లర్లకు సహకారం అందిస్తున్న గిరిజనులను మోటివేట్ చేస్తూ కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూపించారు పోలీసులు. గంజాయికి దూరంగా ఉండాలని చాలాసార్లు సూచించారు. అయినాప్పటికీ.. గుట్టుగా కొండలలోయల మధ్య గంజాయి సాగు చేస్తున్న వారిపై ఇక కఠిన చర్యలకు ఉపక్రమించారు పోలీసులు. అల్లూరి మన్యానికి మాయని మచ్చగా మారిన గంజాయి సాగును పూర్తిగా నియంత్రించి గంజాయి ఫ్రీ ఏజెన్సీగా చేసేందుకు సహకరించాలని కోరుతున్నారు పోలీసులు.

# తమిళనాడులో భారీ వర్షాలు.. ఫ్లైఓవర్ పై వాహనాల పార్కింగ్



అమరావతి : బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కొనసాగుతోంది. ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 10జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. చెన్నై సహా మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు ఇచ్చింది. రాబోయే 48 గంటల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పుకొచ్చింది. తాంజావూర్, తిరునారూర్, తిరుకొట్టై జిల్లాల్లో కుండపోత వర్షం పడుతుంది. పలు ప్రాంతాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. తేని జిల్లాలో ప్రమాదకరంగా జలపాతాలు పొంగిపోర్లుతున్నాయి. అలాగే, చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లు అతలాకుతలమౌతున్నాయి. వర్షాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తమిళనాడు సర్కార్ ఆయా జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు హాలీడెస్ ఇచ్చింది.

# Half of Odisha districts prone to migration, state forms task force to plug the flow


Union Home Minister Amit Shah, during his 2024 Assembly election campaign in Odisha, had attacked the previous Naveen Patnaik-led government over its "failure" to bring adequate industries to the state and to create job opportunities.The BJP government in Odisha Monday constituted a high-level task force to address distress migration, an issue used by the party as a poll plank against the previous Biju Janata Dal (BJD) government. Distress migration due to lack of adequate employment is a major concern in Odisha. As many as 14 of its 30 districts - mostly western, southern and Coastal - have been identified as prone to migration in official records.Odisha is one of the key source states for labourers who move to states such as Andhra Pradesh, Chhattisgarh, Gujarat, Tamil Nadu and Telangana where they work in brick kilns, construction sites and power looms, said officials.The task force will be headed by Deputy Chief Minister K V Singh Deo, with other ministers serving as members. It will discuss the problems of migrant workers, recommend measures and decide a course of action. The task force may also induct reputed expert members working in this field.It will also recommend steps to be taken up by government agencies to check distress migration and mitigate sufferings.Along with recommending programmes and schemes required to be taken up by the state government, the task force will suggest institutional frameworks for various levels.It will meet once every six months to review progress."The task force will examine the region-wise nature of migration and recommend specific interventions. It will also deliberate upon the regional variation, seasonality as well as the magnitude of the migration and recommend strategies," said a senior government official.

## Day after being criticised by CPI(M) leader at public function, ADM found dead at his Kerala residence



CPI(M) leader and Kannur district panchayat president P P Divya made comments critical of additional district magistrate Naveen Babu at a public function.A day after CPI(M) leader and Kannur district panchayat president P P Divya made comments critical of additional district magistrate Naveen Babu at a public function, Babu was found dead at his residence on Tuesday.Police said Babu was found dead at his official quarters and an investigation is underway. Babu was scheduled to assume office as the additional district magistrate in Pathanamthitta tomorrow.The alleged incident happened on Monday during Babu's farewell in Kannur. The district panchayat president was not invited for the function, in which district collector Arjun Pandan was the chief guest.However, Divya turned up at the event. Sitting on the dais, she said, "I am extending all wishes to the ADM, who is moving to another district. During the tenure of the former ADM, I had several occasions to speak to him. I did not have such occasions with this ADM (Babu). But I had called him once. It was regarding the no-objection certificate for a fuel outlet at Chengalai. I wanted him to visit the site. Later, he told me that he had visited the site of the fuel outlet. The entrepreneur (fuel outlet applicant) had come to me several times saying that no decision has been taken on the issue. When I asked the ADM, he said there was some issue due to the zigzag road and it was difficult to give an NOC. I told the entrepreneur that you need not visit me frequently and I had taken up the matter with the ADM to help him. Now I have come to know that the NOC was granted as the ADM is moving out. I know how that NOC was given. I came to this function to express my gratitude for having given that NOC. We should be honest in life. In the place of his new posting, he should not work in the manner he had done in Kannur. You should help people in a better manner. This is government service and a moment is enough for something to happen. "Saying that she should not be present when a gift is given to the ADM, Divya left the venue when Babu and his colleagues, including the district collector, were present on the dais. She said the reason she is leaving the meeting midway will be revealed in two days.The CPI(M) in Kannur has not responded to the issue. Divya is also the state joint secretary of the CPI(M) women's wing, the All India Democratic Women's Association.The Congress demanded that a case for abetting suicide be filed against Divya.Babu's wife Manjusha works as a tehsildar at Konni in Pathanamthitta district.

# 14-Year-old minor gang raped by three boys, found alive with dupatta tied around her neck



UP News: In a shocking incident in the Chinhat area of Lucknow, Uttar Pradesh, a 14-year-old girl was discovered unconscious in a field with a dupatta tightly bound around her neck.Fortunately, she was alive when authorities found her. The girl allegedly went to the fields early that morning to relieve herself when the tragic event unfolded.

**Allegations of gang rape**


According to preliminary reports, the girl was gang-raped by three young boys in the vicinity. This heinous act has sent shockwaves through the community, raising concerns about the safety of women and girls in the area. Local authorities have launched an investigation into the incident, gathering statements from witnesses and seeking any additional evidence to support the girl's claims.

**Community Outrage and Demand for Justice**

The incident has ignited outrage among residents, who are demanding swift justice for the victim. Many are expressing their fears over rising incidents of violence against women and girls, emphasizing the need for increased security measures and stricter laws to protect vulnerable populations. Activists and community leaders are calling for a thorough investigation and for the perpetrators to be held accountable for their actions.As the investigation unfolds, local organizations and community members are rallying to support the young girl, ensuring she receives the necessary medical attention and psychological support. Advocates emphasize the importance of providing a safe environment for survivors and highlighting the critical need for society to unite against gender-based violence. This disturbing incident serves as a grim reminder of the ongoing struggles faced by women and girls in India and underscores the urgent need for societal change to protect their rights and dignity.

# Salman Khan to Munawar Faruqui: Who are on Lawrence Bishnoi's 'hit list'

Gangster Lawrence Bishnoi's hit-list compiled by the National Investigation Agency (NIA) features Bollywood actors, comedians, politicians and more, reports India Today . Lawrence Bishnoi, who is currently housed in Gujarat's Sabarmati jail has been under scrutiny for allegedly orchestrating the murder of NCP leader and former Maharashtra minister Baba Siddique on the night of Dussehra.His crime syndicate, which is reportedly 700-member strong now, was involved in an attempt on the life of Bollywood star Salman Khan, earlier this year.Gangster Goldy Brar had also attributed the murder of Punjabi musician Sidhu Moosewala to Bishnoi.A senior Delhi police officer told PTI that the intent of the Bishnoi gang has now gone beyond just Salman, saying, "The gang is now trying to penetrate Bollywood, an area once ruled by Dawood Ibrahim, and set up its own D-Company."Salman Khan: One of Bishnoi's prime targets, the trouble began with Khan's involvement in a black-buck shooting case as the animal is revered by the Bishnoi community. Bishnoi had sent his aide, Sampat Nehra, to conduct surveillance on Khan but Nehra was arrested by the Haryana police special task force. An attempted firing in April 2024 also failed after police showed up and the gunmen fled.Zeeshan Siddique: MLA and son of the late Baba Siddique, who was killed on Saturday, Zeeshan Siddique was also a target of the attavk on his father, the accused gunmen Dharmaraj Kashyap and Gurmail Singh told the police. A post on social media being investigated by the police claimed, "Jo Salman Khan aur Dawood gang ki help karega apna hisab-kitab laga ke rakhna (whoever helps Salman Khan and the Dawood gang, keep your accounts in order)", a threat purportedly aimed at Baba Siddique who was a close friend of the actor.Munawar Faruqui: The comedian has also run afoul of Bishnoi, and was targeted at a wedding in Delhi by two gunmen where intelli-



gence agencies intervened and moved him back to Mumbai under increased safety, reported Times Now.Shaganpreet Singh: The manager of the deceased Punjabi singer Sidhu Moosewala is also on the list as Bishnoi believes Shaganpreet provided shelter to the killers of Vicky Middukhera, a close associate of his who was shot dead in Mohali in August 2021.Kaushal Chaudhary: Member of the notorious Bambiha gang and Bishnoi's rival, Chaudhary was accused of supplying weapons to the killers of Middukhera, which puts him high on Bishnoi's hitlist.Amit Dagar: Closely allied with Kaushal Chaudhary, Dagar was also involved in the death of Middukhera, landing him a spot on Bishnoi's radar.

# Army, Assam Rifles conduct joint ops in Manipur, recover 26 weapons


In a series of joint operations, the Indian Army, Assam Rifles, Manipur Police, and other security forces have recovered 26 weapons, ammunition, and warlike stores over the past week.On October 7, in Bishnupur district, the Indian Army and Manipur Police conducted a joint operation in the Gelbung area. The forces recovered a 9mm carbine machine gun, an AK-47 rifle, a 12-bore single-barrel rifle, a 12-bore pistol, 2.5 kilograms of improvised explosive device (IED), ammunition, grenades, and other warlike stores. Another operation on the same day in Kangvai, Churachandpur district, led to the recovery of two country-made mortars, two pistols, grenades, and additional



stores.The next day, on October 8, Assam Rifles and Manipur Police launched an operation in the Khelakhong area of Imphal West. The forces recovered a 7.62 mm self-loading rifle (SLR), a .303 rifle, a 9mm pistol, grenades, and other materials following extensive searches in the area.On October 9, a joint operation by Assam Rifles and Manipur Police in the Champai area of Sagolmang, Imphal East, resulted in the recovery of an M16 rifle, two SLRs, a .22 rifle, a country-made Sten gun, two carbines, eight 9mm country-made pistols, ammunition, and grenades.The Indian Army highlighted the importance of collaboration in these operations, with a spokesperson noting that the "seamless cooperation between the Indian Army, Assam Rifles, and local law enforcement agencies has been key in ensuring the security of the region." The spokesperson added that the army remains committed to maintaining peace and stability in Manipur through continued joint efforts with local forces.





# టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. న్యూజిలాండ్‌తో తొలి టెస్టుకు వర్షం ముప్పు



టీమ్ఇండియా అభిమానులకు బ్యాడ్ న్యూస్. బుధవారం (అక్టోబర్ 16) నుంచి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన తొలి టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉంది.మ్యాచ్ జరిగే ఐదు రోజులూ బెంగళూరులో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం ఉదయం నుంచి బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఉదయం 11:15 గంటలకు జరగాల్సిన భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ రద్దయింది. మ్యాచ్ జరిగే మొదటి రెండు రోజులు 70–90% వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. మూడోరోజు శుక్రవారం 67 శాతం, శనివారం 25 శాతం, ఆదివారం 40 శాతం జల్లులు కురవడానికి అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.ఇటీవల బంగ్లాదేశ్‌తో కాన్పూర్‌లో జరిగిన రెండో టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగించిన సంగతి తెలిసిందే. అక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మూడో రోజు వర్షం కురవకున్నా మైదానం తడిగా ఉండటంతో ఆట సాధ్యం కాలేదు. కానీ, చిన్నస్వామి స్టేడియంలో వర్షం పడి ఆగిన తర్వాత మైదానాన్ని సిద్ధం చేసేందుకు అత్యాధునిక పద్ధతులున్నాయి. ఇక్కడ అత్యాధునికమైన 'సబ్‌ఎయిర్' సిస్టమ్ అందుబాటులో ఉంది. ఏది ఏమైనా.. బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉండటంతో మొదటి రెండ్రోజుల ఆట వర్షార్పణం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ సిరీస్‌లో కివీస్‌ను వైట్‌వాష్ చేసి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలని టీమ్ఇండియా పట్టుదలతో ఉంది. అయితే, బెంగళూరు టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగిస్తే అది భారత జట్టుకు ఇబ్బందిగా మారుతుంది. కనీసం మూడు రోజులపాటు ఆటసాగితే మ్యాచ్‌లో ఫలితం తేలడానికి అవకాశముంటుంది. వరుణుడు ఏం చేస్తాడో చూడాలి మరి.

## రోహిత్ శర్మను దక్కించుకోవాలంటే ఆర్సీబీ ఎన్ని కోట్లు పక్కనపెట్టాలంటే?: అశ్విన్



ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ఐపీఎల్ పాలకవర్గం అనుమతించింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కలిసి ఉంటుంది. దీంతో ఏ జట్టు ఎవరెవరిని రిటైన్ చేసుకుంటుంది? ఎవరిని వదిలేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. స్టార్ ఆటగాడు, ముంబయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకుంటాడని ప్రచారం జరుగుతోంది. హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా చేసినప్పటినుంచి ఫ్రాంఛైజీకి, రోహిత్‌కు మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలొస్తున్నాయి. దీంతో ముంబయి ఇండియన్స్‌తో ఉన్న 13 ఏళ్ల అనుబంధానికి గుడ్ బై చెప్పి వేరే ఫ్రాంఛైజీలో చేరాలని రోహిత్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ముంబయిని ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన హిట్‌మ్యాన్‌ను తీసుకోవడానికి చాలా ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపిస్తున్నాయట. ఇందులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) కూడా ఉందట. ఈ క్రమంలోనే భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతుండగా ఓ ప్రశ్న ఎదురైంది. విరాట్ కోహ్లీని, రోహిత్‌ని ఒకే జట్టులో చూసే అవకాశముందా? అని అడిగాడు. దీనికి అశ్విన్ స్పందించాడు. రోహిత్ శర్మను దక్కించుకోవాలంటే వేలంలో ఆర్సీబీ కనీసం రూ.20 కోట్లు పక్కనపెట్టుకోవాలన్నాడు. 2011 నుంచి ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్న రోహిత్ 2013 సీజన్ మధ్యలో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అతడి సారథ్యంలో ముంబయి (2013, 2015, 2017, 2019, 2020) విజేతగా నిలిచింది. మరోవైపు, ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను అక్టోబర్ 31లోపు సమర్పించాల్సి ఉంది.

## మహిళల టీ20 ప్రపంచకప్.. కివీస్ చేతిలో పాకిస్థాన్ ఓటమి.. భారత్ ఇంటికి

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు నిరాశే మిగిలింది. భారత్ సెమీస్ అవకాశాలు గల్లంతయ్యాయి. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓటమిపాలయ్యింది.తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 110 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో చతికిలపడ్డ పాకిస్థాన్.. 11.4 ఓవర్లలో 56 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ విజయంతో న్యూజిలాండ్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఒకవేళ పాకిస్థాన్ గెలిస్తే భారత్ సెమీస్ చేరే అవకాశం ఉండేది. పాక్ బ్యాటర్లలో ఫాతిమా సనా (21) టాప్ స్కోరర్. మునీబా అలీ (15) పరుగులు చేసింది. మిగతా వారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు.

# శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా?



స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ గురించి అందరికీ తెలిసిందే. విలక్షణ నటుడు కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మొదట్లో సింగింగ్ లో తన టాలెంట్ ను నిరూపించుకున్న అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా సత్తా చాటుతున్నారు. తెలుగులో పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమాలో శ్రుతి హాసన్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వచ్చాయి.అయితే టాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోలతో వర్క్ చేసిన శ్రుతి హాసన్.. చివరగా సలార్ మూవీలో కనిపించారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన ఆ సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు చిత్రాల పరంగా చూస్తే.. డెకాయిట్ మాత్రమే ఉంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షనైల్ డియో తొలిసారి ఇండస్ట్రీకి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఆ సినిమాలో అడవి శేష్ హీరోగా నటిస్తున్నారు.ఇప్పటికే ఆ సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో తుపాకీ పట్టుకుని.. శ్రుతి గ్లింప్స్ లో కనిపించారు. అడవి శేష్, శ్రుతి ప్రేమించుకుని విడిపోయి మళ్లీ కలిసి దోపిడీలు చేయడం చుట్టూ సినిమా తిరుగుతున్నట్లు టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది. ఇంటెన్స్, లవ్ యాక్షన్ చిత్రంగా డెకాయిట్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అయితే శ్రుతి ఆ మూవీ నుంచి తప్పుకున్నారని ప్రచారం సాగుతోంది.డేట్స్ ఇష్యూ వల్ల శ్రుతి హాసన్ డెకాయిట్ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. డైరెక్టర్ షనైల్ డియో తన ఫ్యామిలీలో మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడం వల్ల రీసెంట్ గా అమెరికాకు వెళ్లారట. ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్స్ వాయిదా పడ్డాయి! దీంతో తన డేట్స్ అడ్జెస్ట్ చేసుకోలేక శ్రుతి హాసన్.. మూవీ నుంచి బయటకు వచ్చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మూవీ యూనిట్.. మరో హీరోయిన్ కోసం సెర్చ్ చేస్తున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సగం షూటింగ్ అయ్యాక శ్రుతి హాసన్ మూవీ నుంచి తప్పుకుంటే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని చెబుతున్నారు నెటిజన్లు. దానికి తోడు ఆమెకు సరైన రీప్లేస్ మెంట్ దొరకడం కష్టమని అంటున్నారు. కాబట్టి శ్రుతి హాసన్ కోసం మేకర్స్ వెయిట్ చేయడమే కరెక్ట్ అని అభిప్రాయపడుతున్నారు. మరి డెకాయిట్ విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాల్సి ఉంది.

# చుక్కల మధ్యలో అందమైన చందమామ!




చుక్కల మధ్యలో చందమామ అందాన్ని వర్ణించడం ఎవరికి సాధ్యం. మిరుమిట్లు గొలిపే నక్షత్రాల మధ్యలో నిండైన చందమామ ఎంతో అందంగా..అద్భుతంగా కనిపిస్తుంది. ఇది ఆకాశంలో కనిపించే చందమామ గురించి. మరి భూలోకంలో అంతటి అందమైన చందమామ ఎవరు? అంటూ ఈ 22 ఏళ్ల బ్యూటీ గురించి మాట్లాడుకోవాలేమో!అవును బాలీవుడ్ యువ నటి సయిమంజ్రేకర్ ఇక్కడ అంతే అందంగా హైలైట్ అవుతుంది. లెహంగా దుస్తుల్లో అమ్మడి బ్యూటీకి ఫిదా అవ్వాల్సిందే. చున్నీ పై ఉన్న చుక్కల డిజైన్ తోనే తానో చుక్కల్లో చందమామలా మెరిసింది. ఓ క్లోజప్ షాట్ లో అచ్చంగా అలాగే హైలైట్ అయింది. చున్నీ వెనుక దాగిన తన అందాన్ని ఇలా హైలైట్ చేసింది. బ్యూటీ తనలో క్లీవేజ్ అందాలతో మరోసారి మంత్రముగ్దుల్ని చేసింది.చారడేసి కళ్లు..నుదిటిన వైట్ స్టికర్..పెదాలపై ఎరుపందం..చెవులకు ధరించిన బుట్టలు ప్రతీది అమ్మడి అందాన్ని అంతకంతకు రెట్టింపు చేసాయి. వివిధ భంగిమల్లో అమ్మడు ఇచ్చిన ఫోజులు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. అమ్మడికి యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆ ఫాలోయింగ్ ని ఇలా ఎన్ క్యాష్ చేసుకుంటుంది.ఇక ఈబ్యూటీ బ్యాక్ గ్రౌండ్ గురించి తెలిసిందే. బాలీవుడ్ నటుడు మహేష్ మంజ్రేకర్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం తండ్రీ–కుమార్తెలిద్దరు ప్రొఫెషనల్ గా దూసుకుపోతున్నారు. తెలుగులో గని సినిమాతో లాంచ్ అయింది. అటుపై 'మేజర్' సక్సెస్ తో బాగా పాపులర్ అయింది. బోయపాటి యాక్షన్ ప్యాక్డ్ చిత్రం స్కందలోనూ నటించింది. కానీ మేజర్ తప్ప మిగిలిన రెండు చిత్రాలు నిరాశనే మిగిల్చాయి.

# ఆ సినిమాలో కింగ్ మాఫియా డాన్!



కింగ్ నాగార్జునకు సరైన యాక్షన్ హిట్ పడి చాలా కాలమవుతోంది. ఇంకా చెప్పాలంటే ఈ దశాబ్ధంలోనే కింగ్ ఖాతాలో అలాంటి సినిమా ఒకటీ లేదు. యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో చాలా సినిమాలు చేసారు. వాటిలో కొన్ని యావరేజ్ గా ఆడగా..మరికొన్ని ఆశించిన ఫలితాలు సాధించలేదు. అయితే వాటిలో నాగ్ పాత్రలేవి మరీ ఓ రేంజ్ కి తీసుకెళ్లిన రోల్స్ కాదు. పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ రోల్స్ అయితే కావు అవి. మాస్, డాన్ రేంజ్ లో పడిన పాత్రలు కావు. అలాంటి సినిమా కోసం నాగ్ చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ తగలడం లేదు.ఇప్పుడా కోరిక లోకేష్ కనగరాజ్ చిత్రంతో తీరబోతుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా కూలీ చిత్రాన్ని లోకేష్ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో రజిని కాంత్ గోల్డ్ స్మగ్లర్ రోల్ పోషిస్తున్నారు. ఇది లోకేష్ మార్క్ యాక్షన్ చిత్రం. అతడి యూనివర్స్ నుంచి వస్తోన్న చిత్రం కాదుగానీ, రజిని లాంటి స్టార్ ని పెట్టుకుని చేస్తున్నాడు? అంటే అంతకు మించే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు.ఇప్పటికే నాగ్ కూడా రివీల్ చేసారు. నాగ్ ని సైమన్‌గా హైలైట్ చేసిన తీరు కాక పుట్టిస్తుంది. డాన్ తర్వాత సరైన రోల్ దీన్ని గా భావిస్తున్నారు. ఈలుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా నాగ్ పాత్రకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ లీకైంది. ఈ గ్యాంగ్ స్టర్ చిత్రంలో కింగ్ డాన్ గా కనిపించనున్నారుట. సూపర్ స్టార్ ని ఢీకొట్టే ఓ రోల్ ఇదని తెలుస్తోంది.మరి నాగ్ పాత్ర మెయిన్ రోల్ ఎందుకు కాకూడదు? అంటే లోకేష్ సినిమాలో ప్రధాన విలన్ ని అంచనా వేయడం అంత ఈజీ కాదు. ఆయన స్టోరీ..స్క్రీన్ ప్లేని రకరకాలుగా నడిపిస్తుంటాడు? ఈ నేపథ్యంలో అందుకు తగ్గట్టే తెరపై పాత్రలు ప్రత్యక్షమవుతుంటాయి. కూలీ నుంచి నాగ్ ఎంట్రీ అధికారికంగా వచ్చింది. కానీ లోకేష్ చాలా విషయాలు దాచాడు అనే ప్రచారం ఉంది. అలా జరగకపోతే గనుక మెయిన్ విలన్ నాగ్ అవుతారు.

# ఫస్ట్ షాట్‌లోనే తగలబెట్టేశాడు



ఇటీవల కొంత గ్యాప్ తీసుకున్న సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ఫైనల్ గా అత్యంత ప్రతిష్టాత్మకమైన "SDT 18" ప్రాజెక్టులో బిజీ అయ్యాడు. చాలా రోజులుగా ఈ సినిమా గురించి అనేక రకాల గాసిప్స్ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఇక ఎట్టకేలకు ప్రాజెక్టుకు సంబంధించిన అప్డేట్ వచ్చేసింది. నూతన దర్శకుడు రోహిత్ కెపీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో, ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు.సాయి తేజ్ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ "SDT 18"నుంచి ఒక ఆసక్తికరమైన గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ టీజర్‌లో భారీ సెట్లతో పాటు, కాలానుగుణంగా ఉపయోగించిన ఆయుధాలు, ప్రత్యేకమైన ప్రాప్స్ ప్రేక్షకుల్ని మంత్రముగ్ధులను చేశాయి. టీజర్ చివర్లో సాయి తన బాడీతో కనిపించిన విధానం హైలెట్ గా నిలిచింది. భారీగా ఎగిసిపడుతున్న అగ్నికీలలను ఎదుర్కొంటూ కనిపించడం ప్రేక్షకుల ఊహలకు కొత్త పుంతలు తొక్కించింది.మొదటి షాట్ చూస్తేనే బాక్సాఫీస్ తగలబడి పోయేలా ఉందని ఫ్యాన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక చిత్ర బృందం ఈ గ్లింప్స్ కేవలం మొదటిదశ మాత్రమేనని, మరిన్ని అద్భుతమైన అనుభవాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చింది. ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కే. నిరంజన్ రెడ్డి మరియు చైతన్య రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రముఖ సినిమాటోగ్రాఫర్ వెట్రి పలనిసామి ఈ ప్రాజెక్టుకు కెమెరా బాధ్యతలు చేపట్టడం విశేషం."SDT 18"ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. దీని కథలో న్యాయం, ప్రతీకారం, మరియు ఆదిమానవ జాతికి చెందిన కొన్ని ఆసక్తికర అంశాలు ఉండబోతున్నాయనే ఊహాగానాలు ఉన్నాయి. భారీ యాక్షన్ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయట.సాయి తేజ్ ఈ సినిమాలో తన నటనతో మరోసారి అభిమానుల మనసులను గెలుచుకోవడం ఖాయం. ఈ ప్రాజెక్టు గురించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉన్నప్పటికీ, విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులలో ఆసక్తిని పెంచింది. చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. "SDT 18" పాన్-ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు విభిన్న అనుభవాన్ని అందించే సినిమా అవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. దాదాపు 100 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నట్లు సమాచారం.

# ఎల్లమ్మ.. అటుతిరిగి ఇటుతిరిగి..

బలగం సినిమాతో దర్శకుడిగా మారిన కమెడియన్ వేణు నెక్ట్స్ ప్రాజెక్ట్ గా ఎల్లమ్మ అనే చిత్రాన్ని ప్రకటించాడు. దిల్ రాజు బ్యానర్ లోనే ఈ సినిమా కూడా తెరకెక్కనుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కనున్న ఈ మూవీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో విలేజ్ నేపథ్యంలో నడిచే కథతో ఉండబోతోందంట. ముందుగా ఈ చిత్రం కోసం నేచురల్ స్టార్ నానిని హీరోగా అనుకున్నారు. అతను కూడా ఒకే చెప్పాడు. మూవీ ఎనౌన్స్‌మెంట్ కూడా జరిగిపోయింది.అయితే నాని ఈ సినిమా నుంచి ఎందుకనో డ్రాప్ అయిపోయారు. దీంతో వేణు మరో ముగ్గురు హీరోలని ఈ సినిమా కోసం సంప్రదించారు. వారిలో నితిన్, తేజ సజ్జా, శర్వానంద్ ఉన్నారు. ఈ ముగ్గురికి వేణు కథని నేరేట్ చేసినట్లు సమాచారం. నాని తర్వాత వేణు, నితిన్ ని అప్రోచ్ అయ్యి 'ఎల్లమ్మ' కథ చెప్పారంట. ముందుగా అతను ఎలాంటి నిర్ణయాన్ని చెప్పలేదు. దీంతో తేజా సజ్జా, శర్వానంద్ ని కూడా సంప్రదించారు. వారు కూడా ఇంకా క్లారిటీ ఇవ్వలేదని టాక్. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ని నితిన్ కన్ఫర్మ్ చేసాడనే మాట వినిపిస్తోంది.ఆల్ మోస్ట్ నితిన్ ఈ సినిమా చేయడం ఖాయం అని అంటున్నారు. దిల్ రాజు బ్యానర్ లో నితిన్ ప్రస్తుతం 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'ఎల్లమ్మ' మూవీ కూడా దిల్ రాజు నిర్మిస్తూ ఉండటంతో నితిన్ ఒకే చెప్పాడనే టాక్ నడుస్తోంది. ఇప్పటి వరకు నితిన్ కూడా కంప్లీట్ మాస్ క్యారెక్టరైజేషన్ లో మూవీ చేయలేదు. ఇది తనకి కెరియర్ పరంగా ప్లస్ అవుతుందని నితిన్ భావిస్తున్నాడంట.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com